# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 2, ఆగష్టు 2023 | 16 పేజీలు




## మార్చురీలో శవాన్ని కొరుక్కు తిన్న ఎలుకలు, పందికొక్కులు


**బట్టబయలైన జిల్లా ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం**

భువనగిరి, ప్రభాతవార్త : యాదాద్రి భువనగిరి జిల్లా ఏరియా ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్య వైఖరికి మార్చురీలో ఉన్న ఓ యువకుడి మృతదేహం పందికొక్కులు, ఎలుకలకు ఆహారమైంది. వివరాలల్లోకి వెళితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పెరికల రవిశంకర్ భువనగిరి పట్టణంలో ప్రగతి నగర్‌లో నివాసం ఉంటున్నాడు. మద్యానికి తన ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలిసిన పోలీసులు మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రిలోని మార్చురీలో




2లో...

- అద్దె వాహనాల స్థానంలో సొంత కార్లు
- బినామీ వాహనాల కాగితాలు పెట్టి బిల్లులు
- టాక్స్ ప్లేట్ వాహనాలు పెట్టుకోవాలని డ్రైవర్ల ఆవేదన
- సంబంధిత అధికారులకు తెలిపిన నోరు మెదపడం లేదు



# అధికార్ల దందా

వివరాలు 2 లో..

శాలిగౌరారం, ప్రభాతవార్త : ఉన్నతమైన ఉద్యోగం.. రూ.లక్షల్లో వేతనం. అయినప్పటికి కాసులకు కక్కుర్తి పడుతున్నారు. గౌరవప్రదమైన హోదాలో ఉంటున్న అదనపు ఆదాయం కోసం ఆశపడుతున్నారు. ప్రభుత్వం కల్పించిన వాహన సౌకర్యాన్ని కొందరు అధికారులు దుర్వినియోగం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే కొందరు అధికారులు సొంత కార్లను కార్యాలయాలకు అద్దె వాహనాలుగా ఉపయోగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. నకిలీ బిల్లులు పెట్టి ప్రజాధనాన్ని జేబులో వేసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా పలు శాఖల్లో సాగుతున్న అధి కార్ల దందా. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఏళ్ల తరబడి అద్దె కార్ల దందా




# బాలల భవిష్యత్తుకు తొలిమెట్టు

**నేటి నుండి ఉపాధ్యాయులకు తొలిమెట్టు శిక్షణ**

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- మూడు దశల్లో ఇవ్వనున్న శిక్షణ
- అభ్యాసన సామర్థ్యాల పెంపుకై ఈ విద్యా సంవత్సరం కూడా కొనసాగింపు

ప్రభాతవార్త, సూర్యాపేట

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుకు, విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాల పెంపుకు, గుణాత్మక మార్పుకై ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. చదవడం, రాయడంలో విద్యార్థుల సామర్థ్యాలు తగ్గుతున్న నేపథ్యంలో I నుండి 5వ తరగతి విద్యార్థుల్లో కనీస సామర్థ్యాల పెంపుకు చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని 23,179 ప్రభుత్వ పాఠశాలల్లో గత విద్యా సంవత్సరం తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. 2022, ఆగస్టు 15న ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సత్ఫలితాలు రావడంతో 2023-24 విద్యా సంవత్సరం కూడా అమలు చేసేందుకు

2లో...

## ఉప్పలగట్టు భూములు మావే...!

- చావో రేవో తేల్చుకుంటాం
- అంతంపేట హజ్నా తండా గిరిజనుల ఆక్రోశం

మర్రిగూడ, ప్రభాతవార్త : నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండల పరిధిలోని అంతంపేట గ్రామపంచాయితీ పరిధిలోని ఉప్పలగట్టు భూములు తరతరాలుగా గత ఆరు దశాబ్దాలకు పైగా తమ పూర్వీకుల నుండి మా తరం వరకు పోరంబోకు భూములను సేద్యం చేసుకుంటున్నామని, పట్టాదార్ పాస్‌బుక్ రికార్డులను కలిగి ఉండి దున్నుకుంటూ నట్టడివిలో క్రూర జంతువుల మధ్య తమ పిల్ల పాపలను బతికించుకుంటూ జీవనం గడుపుతున్నామంటూ హాజినాతండా గిరిజనులు ఆక్రోశం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే ఉప్పలగట్టు సర్వే నెంబర్ 216లో 618 ఎకరాల పోరంబోకు భూమి ఉన్నది. దీంట్లో సేద్యానికి పనికొచ్చే 68 ఎకరాలు మాత్రమే ఉంది. మిగిలిన 550 ఎకరాలు పూర్తిగా గుట్టతో




2 లో..

## గ్రామపంచాయతీల భూములకే ఎగనామం

- దొడ్డి దారిని వెతుక్కుంటున్న రియల్ వ్యాపారులు
- కొమ్ము కాస్తున్న అధికార యంత్రాంగం
- మొద్దు నిద్రలో జోగుతున్న సంబంధిత అధికారులు

గుండాల, ప్రభాతవార్త : చట్టంలోని లొసుగులను అడ్డం పెట్టుకుని ఫామ్ ల్యాండ్స్ ముసుగులో వెంచర్ల నిర్వహిస్తున్న రియల్ దందా వ్యాపారులు గ్రామపంచాయతీకి చెందాల్సిన భూములకు ఎగనామం పెడుతున్నారు. గత కొంతకాలంగా ఫామ్ ల్యాండ్స్ ముసుగులో అనధికార వెంచర్ల నిర్వహిస్తూ గ్రామపంచాయతీలకు మౌళిక సదుపాయాల నిమిత్తం అప్పగించాల్సిన భూములను ఎగనామం పెడుతూ అధికారులను మచ్చిగా చేసుకుని దొడ్డి దారిన రియల్ దందా వ్యాపారాలను మూడు పువ్వులు .. ఆరు కాయలుగా నిర్వహిస్తున్నారు. ప్రధానంగా గుండాల మండలంలో వందలాది ఎకరాల్లో రియల్ వ్యాపారులు ఫామ్ ల్యాండ్స్ ముసుగులో అనధికారిగా వెంచర్లు నిర్వహిస్తూ పూర్తిగా



2 లో..

## గ్రామపంచాయతీల భూములకే ఎగనామం

మొదటి పేజీ తరువాయి

నిబంధనలకు నీళ్లు వదులుతున్న సంబంధిత అధికారులు మొద్దు నిద్రలో జోగుతున్న వాతావరణం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. వాస్తవంగా అధికారిక వెంచర్లు నిర్వహించే భూములో 10వ వంతు భూమిని మౌళిక సదుపాయాల నిమిత్తం సదరు గ్రామాల పంచాయతీ కార్యదర్శుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంది. ఇదిలా ఉంటే 10 శాతం భూములకు లక్షల రూపాయల్లో ఆదాయం కలిసి వచ్చే మార్గాలు ఉండడంతో చట్టంలోని లొసుగులను అడ్డం పెట్టుకుని అధికారులతో కుమ్మక్కై రియల్ దందా చేసే వ్యాపారులు గత కొంతకాలంగా వందలాది ఎకరాల్లో అనధికార వెంచర్లు నిర్వహిస్తూ అమాయక ప్రజలకు కుచ్చుటోపి పెడుతున్న సంఘటనలు అనేకం ఉన్నారు. చెరువుల్లో మిగిలిన భూములను సైతం నాలా కన్వర్షన్‌గా మార్చుతూ నిబంధనలను తుంగలో తొక్కుతూ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఓపెన్ ప్లాట్లు గజాలాల్లో పట్టాల మార్పిడి కొనసాగుతుంది. ప్రభుత్వానికి ఒక వైపు ఆదాయాన్ని గండి కొట్టడంతో పాటు మరోవైపు గ్రామపంచాయతీలకు చెందాల్సిన 10వ వంతు భూములకు ఎగనామం పెడుతున్న సంబంధిత శాఖ అధికారులు ఇటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టిన వెంచర్ల నిర్వహణలో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను విభేదిస్తే బాధ్యులు ఏ స్థాయిలో ఉన్న కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్న క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు పూర్తి విరుద్ధమైన రీతిలో రియల్ వ్యాపారులు అధికారులతో కుమ్మక్కై నిబంధనల విరుద్ధంగా వ్యవసాయ భూములను గుంట చొప్పున ధరణి రిజిస్ట్రేషన్‌లో పట్టాల మార్పిడి చేస్తూ మరోవైపు అనే భూములను వ్యవసాయేతర భూములుగా మారుస్తూ దర్జాగా రిజిస్ట్రేషన్ కార్యాయలంలో గజాలుగా ఓపెన్ ప్లాట్లుగా రిజిస్ట్రేషన్ జరుగుతున్న వ్యవహారంపై విజిలెన్స్ అధికారులు ఒకవైపు ఆరా తీస్తున్న సంబంధిత అధికారులు పట్టాల మార్పిడి మాత్రం తమకు ఏమి పట్టవా అన్న చందంగా యద్దేచ్ఛగా రిజిస్ట్రేషన్ల పర్వాన్ని కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా గుండాల మండలంలో అనధికారిక వెంచర్లును నిర్వహిస్తూ అమాయక ప్రజలను నిండా ముంచుతున్నా సంబంధిత అధికారులు దృష్టి సారించడం లేదని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాగా వ్యవసాయ భూములను నాలా కన్వర్షన్ ద్వారా వ్యవసాయ యోతర భూములు మార్చుకొని పొందిన ప్రొసీడింగ్‌లను అడ్డం పెట్టుకుని అధికారులు రిజిస్ట్రేషన్ చేస్తున్నారనే తప్ప క్షేత్రస్థాయిలో గజాలుగా ఓపెన్ ప్లాట్లుగా మార్చే భూమి అధికారిక వెంచర్లుగా అనుమతులు పొందారా లేరా అనన్న కోణంలో దృష్టి సారించకుండా యద్దేశ్చగా సంబంధిత అధికఆరులు రిజిస్ట్రేషన్ల పర్వం కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. అనధికారిక వెంచర్లు నిర్వహించే రియల్ దందా వ్యాపారులు కనీసం వెంచర్లు నిర్వహించే ప్రదేశానికి దారి లేకపోయినా ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని దర్జాగా కొనసాగిస్తున్నారన్న సమాచారం తెలిసి కూడా సంబంధిత అధికారులు ఎటువైపు దృష్టి సారించడం లేదని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. చట్టంలోని లోసుగులను అడ్డం పెట్టుకుని ప్రభుత్వాన్ని బంధనలను తుంగలో తొక్కి పారిశ్రామిక రంగాన్ని, రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని మరింత బలోపేతం చేయాలని మహోన్నత లక్ష్యంతో నూతన మార్గదర్శకాలు జారీ చేసిన మంత్రి కేటీఆర్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు సైతం నిర్లక్ష్యం చేస్తున్న వెనుక అనుమానాలు తావిస్తున్నాయి.

### -నిబంధనలకు విస్మరిస్తే బాధ్యులను ఉపేక్షించబోం
### -డీపీవో సునంద

నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు నిర్వహిస్తున్నట్లయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లా పంచాయతీ అధికారి సునంద హెచ్చరించారు. ఫామ్‌ల్యాండ్స్ ముసుగులో అనధికారిక వెంచర్లు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టడంతో పాటు నిబంధన విస్మరిస్తున్న బాధ్యులపై సమగ్రమైన విచారణ నివేదిక తెప్పించుకుని అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకునేలా జిల్లా కలెక్టర్‌కు నివేదికలు పంపించడం జరిగిందని డీపీవో పేర్కొన్నారు. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా నాలా కన్వర్షన్ ద్వారా ప్రొసీడింగులు పొందిన గజాలల్లో సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో పట్టాల మార్పిడి పరిశీలించకుండా రిజిస్ట్రేషన్ చేసే అందుకు బాధ్యతలపై సబ్ రిజిస్ట్రర్‌లే అవుతారని ఆమె పేర్కొన్నారు. వాస్తవంగా ఫామ్ ల్యాండ్స్ వ్యవహారాల్లో నిబంధనలు పాటించకుండా దొడ్డి దారిన గజాలలో ఓపెన్ ప్లాట్లుగా రిజిస్ట్రేషన్ చేస్తున్న సంఘటనపై సమగ్ర నివేదిక తెప్పించుకోవడం జరుగుతుందని డీపీవో తెలిపారు. ఇదే విషయంపై జిల్లా అదనపు కలెక్టర్‌కు పూర్తి నివేదిక పంపించడం జరుగుతుందన్నారు.

## మార్చురీలో శవాన్ని కొరక్క తిన్న ఎలుకలు, పందికొక్కులు



మొదటి పేజీ తరువాయి

భద్రపరిచారు. పోస్టుమార్టం నిమిత్తం డాక్టర్‌లు మార్చురీకు వెళ్లి చూడగా శవం మొఖంపై చర్మంపై ఎలుకలు, పందికొక్కులు కొరికిన ఘాట్లు లోతైన గుంతలు చూసి డాక్టర్‌లు అవాక్కయ్యారు. మృతుని కుటుంబసభ్యులు గమనించి సిబ్బందిని నిలదీశారు. ఈ విషయంపై ఆసుపత్రి సూపరింటెండెంట్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్చురీలో శవాలకు భద్రత లేకుండా పోవడం శోచనీయమని మార్చురీలకు ఎలుకలకు, పందికొక్కులకు, కుక్కలకు నిలయంగా మారాయని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి.

### - సూపరింటెండెంట్‌ను వివరణ కోరిన కలెక్టర్

మార్చురీలో మృతదేహాన్ని ఎలుకలు, పందికొక్కులు కొరికిన సంఘటనపై కలెక్టర్ పమేలా సత్పథి ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్‌లు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జరిగిన సంఘటనపై ఆసుపత్రి సూపరింటెండెంట్ నాయక్‌ను కలెక్టర్ వివరణ అడిగారు.

### సూపరింటెండెంట్ వివరణ

శవాల మార్చురీ గదులు చిన్నవిగా ఉండడం వలన పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండకపోవడంతో ఎలుకలు, పందికొక్కులు సంచరిస్తున్నాయని, అదేవిధంగా శవాలను భద్రపరిచే ఫ్రిజ్‌లు కూడా సరిగ్గా లేకపోవడంతో ఈ సంఘటన జరిగిందని సూపరింటెండెంట్ నాయక్ తెలిపారు. త్వరలోనే మార్చురీ గదులను కొత్త ఫ్రీజ్‌లను ఏర్పాటు చేసి సంఘటనలు పునరావృత్తం కానివ్వమని కలెక్టర్ వివరణ ఇచ్చారు.

## ఉప్పలగట్టు భూములు మావే....!

మొదటి పేజీ తరువాయి

సేద్యానికి పనికి రాని భూమిగా ఉంది. అటువంటి భూమిలో ఒక్కొక్క గిరిజనుడికి రెండు, మూడు ఎకరాల వంతున 35 ఏళ్ల క్రితమే పట్టాలు పొందారు. అప్పట్లో చండూరు తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, రెవిన్యూ అధికారులే పట్టా పాస్‌బుక్‌లు ఇచ్చారన్నారు. రైతుబంధు డబ్బులను ప్రతి సంవత్సరం తీసుకుంటున్నామని, బ్యాంకు రుణాలు కూడా తీసుకుంటు న్నామని గిరిజనులు స్పష్టంగా తమ పాస్ పుస్తకాలను, రికార్డులను చూపిస్తూ వెల్లడిస్తున్నారు. ధరణిలో కూడా కొత్త పాస్ పుస్తకాలను పొందారు. ఇటీవల ఆర్‌ఆర్‌ఆర్ రోడ్డు ఆ ప్రాంతంలో మంజూరు కావడ తో ఉప్పలగట్టు మీద రియల్టర్ల కన్ను పడింది. అయితే ఇటీవల తమ భూములపై రియల్టర్లు నాలుకలు చాచి భూదందా రాబంధుల్లాగా అక్రమంగా లాక్కోవడానికి అర్ధరాత్రి వేళల్లో మారణాయుధాలతో బీభారిలు, రౌడీల చేత మా భూముల్లో వేసిన విత్తనాలను, మొలకలను దౌర్జన్యంగా, అక్రమంగా వాహనాల చేత తొక్కించారని తెలిపారు. ఇట్టి భూమి తమదేనంటూ ఒకరు అర్ధరాత్రి వేళల్లో కాపుకాసి ఇబ్బందులకు గురి చేయడంతో రెవిన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్, ఆర్డీవో, స్థానిక తహసీల్దార్‌కు, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ తతంగమంతా అధికార పార్టీకి చెందిన ఓ ప్రజాప్రతినిధి, నాయకులు తమను తీవ్రంగా మందలించినట్లు తండా వాసులు మంగ్తా నాయక్, లచ్యానాయక్, రాజు, రవి, రమేష్, భీమ్‌సింగ్, వెంకన్న, శ్రీను, పాండు, సత్తయ్యలతో పాటు గిరిజన మహిళలు 50 మందికి పైగా ఆగ్రహంతో వెల్లడించారు. ఏది ఏమైనా ప్రాణాలు పోయేంత వరకైనా పూర్వీకులు సంపాదించిన ఆస్తులను దక్కించుకునేందుకు వెనుకాడబోమని, ఎంత వరకైనా పోరాడు తామంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చొరవ చూపాలని, గిరిజనులకు న్యాయం చేకూర్చాలంటూ పలువురు కోరుతున్నారు.

## అధి'కార్ల' దందా

మొదటి పేజీ తరువాయి

ట్రెజరీ, రెవెన్యూ, ఎంపిడిఓలు, విద్యాశాఖ, పంచాయతీరాజ్, నీటి పారుదల శాఖ, హౌసింగ్, మున్సిపల్ అధికారులు.. ఇతర శాఖల్లో సొంత కార్లను వినియోగిస్తూ ప్రతి నెలా బిల్లులు పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. పలు కార్యాలయాల ఉన్నతాధికారులకు ప్రభుత్వం వాహన సౌకర్యం కల్పించింది. ప్రజాసేవ నిమిత్తం క్షేత్రస్థాయిలో పర్యటించేందుకు అవసరమైతే వాహనాలను అద్దెకు తీసుకునే వెసులుబాటు ఇచ్చింది. నిజానికి ప్రభుత్వ అవసరాల కోసం వాడే ప్రతి వాహనానికి టాక్స్ ప్లేట్ ఉండాల్సిందే. కానీ భూతద్దం పెట్టి వెతికిన ప్రభుత్వ కార్యాలయాలలో వాడే వాహనాలకు టాక్స్ ప్లేట్లు కనిపించదు. నిబంధనల ప్రకారం జిల్లాస్థాయి అధికారి వాహనానికి నెలకు రూ.45 వేలు, మండల స్థాయి అధికారి అయితే రూ.34 వేలు అద్దె చెల్లిస్తుంది. నిరుద్యోగులకు బ్యాంకు రుణాలు, కార్పోరేషన్ల కింద సబ్సిడీపై ఓనర్ కమ్ డ్రైవర్ స్కీమ్ ప్రవేశపెట్టి ఉపాధి కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యానికి పలువురు ఉన్నత అధికారులు తూట్లు పొడుస్తున్నారు. తమ సొంత వాహనాలను వారు పనిచేస్తున్న శాఖలోనే అద్దెకు వినియోగిస్తున్నారు.

మరి కొందరు బినామీ పేర్లతో బిల్లులు పెట్టి అద్దెను జేబుల్లోకి వేసుకుంటున్నారు. నకిలీ బిల్లులు కొందరు అధికారులు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లకుండానే నకిలీ బిల్లులు పెడుతున్నారు. తమకు కేటాయించిన వాహనంలో నెలకు 2500 కిలోమీటర్లు తిరగాల్సి ఉంది. అన్ని కిలోమీటర్లు తిరగకపోయిన నకిలీ బిల్లులు పెట్టి ప్రతి నెలా అద్దె పేరుతో ప్రజల సొమ్మును కాజేస్తున్నారు. ఏళ్ల తరబడి గుట్టుగా దందా సాగిస్తున్నారు. ఉపాధికి గండి కొడుతున్నారు.

జిల్లా వ్యాప్తంగా దాదాపు 85 ప్రభుత్వ శాఖలున్నాయి. అందులో సగానికి పైగా శాఖల్లోని అధికారులు వైట్ బోర్డు వాహనాలను వినియోగిస్తుండడం గమనార్హం. అదే ఎల్లో బోర్డు వాహనాలను అద్దెకు తీసుకుంటే పలువురికి ఉపాధి కల్పించినట్లు అవుతుంది.

కొందరు అధికారులు తమ సొంత వాహనాలను ఉపయోగించుకోని అద్దె వాహనం కలిగిన వ్యక్తి నుంచి కాగితాలను తీసుకొని వివరాలను నమోదు చేస్తున్నారు.

బిల్లులు వచ్చిన సమయంలో కాగితాలు ఇచ్చిన వ్యక్తి ఖాతాలో డబ్బులు జమ అయిన తర్వాత లావాదేవీలను జరుపుతున్నారు. ఈ ప్రక్రియ అంతా సంబంధిత అధికారికి తెలిసినా ఎవరు నోరు మెదపడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఒకవేళ ఎవరైన తమ వాహనాన్ని అద్దెకు పెడితే సంబంధిత బిల్లుల మంజూరుకు చుక్కలు చూపిస్తున్నారు.

## నేటి నుండి ఉపాధ్యాయులకు తొలిమెట్టు శిక్షణ

మొదటి పేజీ తరువాయి

ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. 2020లో వ్యాప్తి చెందిన కరోనా కారణంగా విద్యార్థులు ఆన్‌లైన్ తరగతులకే పరిమితమయ్యారు. రెండు విద్యా సంవత్సరాలు తీవ్రంగా నష్టపోయి చదవడం, రాయడంలో వెనుకబడ్డారు. సామర్థ్యాలు తగ్గడంతో ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమం ద్వారా సామర్థ్యాల పెంపుకు చర్యలు చేపట్టింది. మూస పద్ధతిన కాకుండా పాఠ్య ప్రణాళికలను తయారు చేసి బోధనోపకరణాలతో బోధిస్తే విద్యార్థులకు పాఠ్యాంశాలు సులువుగా అర్థమవుతాయి. బోధనా విధానం కూడా సులువు అవుతుంది. బోధనోపకరణాలతో విద్యా బోధన చేసే ఉపాధ్యాయుల్లో కూడా పోటీతత్వం నెలకొంటుంది. ఈ క్రమంలో విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది. ఈ క్రమంలోనే ఈ విద్యా స వత్సరం కూడా తొలిమెట్టుపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సులభతర బోధనకు కార్యాచరణ సిద్ధం చేశారు. నేటి నుండి ఈ నెల 8 వరకు దశల వారీగా ఉపాధ్యాయులకు మండల స్థాయిలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. నేడు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా శిక్షణా కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. జిల్లాలోని 23 మండలాల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు 722 ఉన్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ నెల 2,3 తేదీల్లో తెలుగు, 4,5న గణితం, 7,8 తేదీల్లో ఇంగ్లీష్ సబ్జెక్టు టీచర్లకు శిక్షణ ఇచ్చేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఒక్కొక్క మండలానికి ఆరుగురు ఆర్‌పిలతో టీచర్లకు శిక్షణ ఇవ్వనున్నారు. జిల్లాలోని 23 మండలాలకు 138 మంది రిసోర్స్ పర్సన్‌లను నియమించారు. తరగతి గదిలో 45 నిమిషాలు బోధన, మరో 45 నిమిషాలు అభ్యసన కృత్యాలు సాధన చేయాలి. ఈ మేరకు విద్యార్థులకు వర్క్‌బుక్స్ కూడా పంపిణీ చేశారు. శిక్షణలో భాగంగా ఉపాధ్యాయులకు హ్యాండ్ బుక్స్‌పై శిక్షణ ఇవ్వనున్నారు. రోజు వారీ బోధన ప్రణాళికలు, పీరియడ్ ప్లాన్స్, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్(టిఎల్ఎం)పై శిక్షణ ఉంటుంది. ముగ్గురు ఉపాధ్యాయులు పనిచేస్తున్న పాఠశాలల్లో ఇద్దరికి, ఇద్దరు ఉపాధ్యాయులు పని చేస్తున్న పాఠశాలల్లో ఒక్కరికి శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణను మండలాల్లో మండల విద్యాశాఖ అధికారి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో ఉపాధ్యాయులు అమలు చేయాల్సి ఉంటుంది. నిరంతరం తొలిమెట్టుపై పర్యవేక్షణ కొనసాగనుంది. శిక్షణ పూర్తి కాగానే పాఠశాలల్లో రెండవ విడత తొలిమెట్టు కార్యక్రమం అమలు చేయనున్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా విద్యార్థుల సంఖ్య మెరుగుకు ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుంది. గత నెల జూలై మాసమంతా పాఠశాలల్లో పఠనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యాబోధన చేసిన అనంతరం చెప్పిన పాఠాన్ని విద్యార్థులతో చదివించి వారిలో సామర్థ్యాల పెంపుకు కృషి చేశారు. అదే విధంగా లైబ్రరీ, క్రీడలకు ప్రత్యేక పీరియడ్ కేటాయించారు. దీంతో విద్యార్థులు గ్రంథాలయాలను ఉపయోగించుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకుంటున్నారు. క్రీడల్లో రాణించేందుకు కృషి చేస్తున్నారు. మన ఊరు - మన బడి పనులు కూడా ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే కొన్ని పాఠశాలల్లో పనులు పూర్తి కావడంతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ కలిగింది. మరి కొన్ని పాఠశాలలకు కూడా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కలగనున్నాయి. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వం విద్యారంగ పటిష్టతకు, విద్యార్థుల సంక్షేమానికి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది.

# పేదవారి ఆత్మబంధువు ముఖ్యమంత్రి కేసీఆర్ - ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త*

రాష్ట్రంలోని పేద మధ్యతరగతి ప్రజల అవసరాను తెలుసుకుని వారికి ధైర్యంగా నిలిచే ఆత్మబంధువు ముఖ్యమంత్రి కేసీఆర్ అని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.మంగళవారం స్థానిక రైతు భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నల్లగొండ జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డితో కలిసి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి మరియు మైనార్టీ కార్పొరేషన్ చెక్కులను అందజేసి మాట్లాడారు.ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం రూపంలో ఆయన ఇంటి పెద్దకడుకుగా ఆసరాగా ఉండే విధంగా పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌దే నని వారు పేర్కొన్నారు.మండలంలో వివిధ గ్రామాలకు చెందిన 44 మంది లబ్దిదారులకు రూ.45 లక్షల విలువగల కళ్యాణలక్ష్మి , షాది ముబారక్ చెక్కులను, 25 మంది లబ్దిదారులకు మంజూరైన రూ.12 లక్షల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను, అదే విధంగా నలుగురు లబ్దిదారులకు మంజూరైన రూ.4 లక్షల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.తమ అవసరాలకు పెద్దదిక్కుగా ఆదుకుంటున్న కేసీఆర్‌కు ఎల్లవేళలా రుణపడి ఉంటామని లబ్దిదారులు తమ కృతజ్ఞతలను తెలిపారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, రైతు సమన్వయ అధ్యక్షుడు యానాల అశోక్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి,ఎంపిటిసి దుబ్బాక పావని శ్రీధర్, సర్పంచ్‌లు బదనదం రాంరెడ్డి కళమ్మ, గోసుల భద్రాచలం, మేడి పుష్పలత శంకర్, కోఆప్షన్ సభ్యులు వాజిద్ అలీ, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ప్రజాప్రతినిధులు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

## విలీనం పట్ల హర్షం

*నార్కట్‌పల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త*

ఆర్‌టిసి కార్మికుల సమస్యలను పరిష్కరించేదిశగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్టిసి సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ కార్మికులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.మంగళవారం స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య,నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, పలువురు నాయకుల సమక్షంలో ముఖ్యమంత్రికి కృతజ్ఞతగా నార్కట్ పల్లి బస్‌డిపో ఆవరణలో ఆర్టిసి ఉద్యోగులు ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.కాబినెట్ సమావేశంలో తీర్మానం ఆమోదించి త్వరలో బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసిన నేపథ్యంలో ఉద్యో గుల్లో హర్షాతిరేకాలు వెల్లివిరివాయి.వారి సంబరాలు అంబ రాన్నంటాయి. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపిటిసి దుబ్బాక శ్రీధర్ పావని, ఎండి వాజిద్ అలీ, డిపో మేనేజర్ వెంకటమ్మ, గ్యారెజ్ ఇంచార్జ యాసిన్ అలీ, విజయ్ కుమార్, ఎం.వి చారి, ఎం చారి, శ్రీనివాస్, సంతోష్, సుజాత, సమత, గోపాల్ , మల్లేష్, యాదయ్య, అనిల్, సుధాకర్, లింగయ్య, శంకర్ రెడ్డి,పురప్రముఖులు, నాయకులు,ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొని ముఖ్యమంత్రికి జేజేలు పలికారు.విలీనప్రక్రియ త్వరితగతిన పూరినత చేయాలని కోరారు.



# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

*హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 1:*



వచ్చే సాదారణ ఎన్నికల నేపథ్యంలో అనుముల మండలంలోని పలు గ్రామాల్లో ఓటరు ఓట్లు వేసేందుకు ఏర్పాటు చేసే పోలింగ్ కేంద్రాలను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ పరిశీలించారు. అనుముల మండలంలోని శ్రీనాథపురం, చింతగూడెం, రామడుగు, కుపాస్‌పల్లి, కుమ్మరికుంటకాల్వ, పులిమామిడి, మారేపల్లి, ముక్కమాల, యాచారం, హాలియాలోని ప్రభుత్వ ఐటీఐలోని పోలింగ్ కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు మౌలిక వసతుల విషయంలో అధికారులకు పలు సూచనలు చేశారు. అయన వెంట తహసీల్దార్ మంగా, డీటీ రామకృష్ణారెడ్డి, అర్.ఐ. శంకర్ తదితరులు ఉన్నారు.

# అర్‌టీసీ కార్మికులతో కలిసి కేసీఆర్‌చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే భగత్

*హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 1:*



తెలంగాణ ప్రభుత్వం 43వేల మంది టీఅర్‌టీసీ ఉద్యోగులను ప్రభుత్వ పరం చేసినందుకు ఖసగర్ ఎమ్మెల్యే నోముల భగత్ టీఅర్‌టీసీ కార్మికులతోకలిసి హాలియా బస్టాండ్‌లో కేసీఅర్ చిగ్రతపటానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా టీఅర్‌టీసీ కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ కేసీఅర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దుఉల, మున్సిపాల్ చైర్మ న్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మార్కెట్ చైర్మన్లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వరుల, మున్సిపాల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, ఎన్నమల్ల సత్యం, సురభి రాంబాబు, కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, కార్యదర్శులు, బీఅర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, టీఅర్‌టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమాకు రైతులు దరఖాస్తు చేసుకోవాలి

## - రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి

*నల్లగొండటౌన్ ఆగస్ట్ 1 ప్రభాతవార్త*

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెలంగాణ రాష్ట్రంలో రైతుల అభ్యున న్నతి కోసం సిఎం కెసిఆర్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని రైతు సమన్వయ సమితి జిల్లా కో ఆర్డినేటర్ చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జెడిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రైతు బీమాకు అర్హత కలిగిన రైతులందరు దరఖాస్తు చేసుకోవాలని, ఈనెల 5వ తేదివరకు చివరి గడువు ఉంటుందన్నారు. రైతుబీమాకు దరఖాస్తు చేసుకోకపోవడం వలన ప్రమాదవశాత్తు మరణించిన రైతు కుటుంబాలు వీధిన పడే ప్రమాదం



ఉందని, గ్రామీణ ప్రాంతాలలోని రైతులందరికి కూడా రైతుబీమాపై అవగాహన కలిగించి దరఖాస్తు చేసుకునే విధంగా చూడాలని సూచించారు. రైతుబీమా ద్వారా ప్రమాదవశాత్తు మరణించిన రైతు కుటుంబానికి రూ.5లక్షలు నామిని ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. రైతు బీమాకు సంబంధించిన దరఖాస్తు డబ్బును కూడా ప్రభుత వ్వమే చెల్లిస్తు ందన్నారు. కొత్తగా భూమి పట్టాలు చేసుకున్న వారందరు రైతుబీమా చేసుకోవాలని, రైతుబంధు, రైతు బీమా విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

# ఎస్‌ఎఫ్‌ఐ నాయకులను అరెస్ట్ చేయడం అమానుషం

*హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 1:*



ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో శాంతియుతంగా రాజ్‌భవన్‌ను ముట్టడిస్తున్న ఎస్‌ఎప్‌ఐ నాయకులను అరెస్ట్ చేసి, కేసులు పెట్టడం అమానుషమని ఎస్‌ఖెఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్ అన్నారు. మంగళవారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం 2020ని రద్దు చేయాలని, మోదీ 9 ఏళ్ల పాలనలో విశ్వ విద్యాలయాల్లో చదువుతున్న పేద సామన్య విద్యార్థుల ఫెలోషిప్ప్ కోత పెట్టారని, దీని వల్ల తెలంగాణ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. తెలంగాణ విద్యారంగం పట్ల కేంద్ర ప్రభుత్వ వివక్ష ధోరణిగా వ్యవహారిస్తుందని, ఫెడరల్ వ్యవస్థను బలహీపరుస్తూ ప్రజాస్వామ్యాన్ని అస్తిరపరిచేలా గవర్నర్ల జోక్యం ఉందన్నారు. అందకే వీటన్నింటిని ఎస్‌ఎఫ్‌ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో ఛలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని నిర్వహించారని కానీ నాయకులను అరెస్ట్ చేశారని అరెస్టలతో ఉద్యమాన్ని అపలేరన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్, కళ్యాణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన హాలియా మున్సిపాలిటీ కమీషనర్

*హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 1:*



నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ అర్.వీ. కర్ణన్‌ను హాలియా మున్సిపాలిటీ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా అయనకు పూలమొక్కను అందజేసి మున్సిపాల్ అభివృద్ధి పనుల గురించి చర్చించి వివరించారు.

# కాంగ్రెస్ ఓబిసి సెల్ అధ్యక్షుడుగా కోల పెద్దసైదులు

*వేములపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ రాష్ట్ర అధ్యక్షుడునూతి శ్రీకాంత్ గౌడ్ ఆదేశాల మేరకు వేములపల్లి మండల ఓబిసి సెల్ అధ్యక్షుడిగా మండలంలోని ఆమనగల్లు గ్రామానికి చెందని కోల పెద్దసైదులును నియమిస్తూ జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు జిల్లపల్లి పరమేష్, నియామకపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ మండల అధ్యక్షునిగా నియమించిన జిల్లా అధ్యక్షుడు జిల్లపల్లి పరమేష్, సహకరించిన డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాక్, ఓబిసి సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ దేశబోయిన రవికుమార్,మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి కాంతారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఓబిసి సెల్ మండల అధ్యక్షునిగా నియమితులైన కోలా పెద్దసైదులును యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పి.నాగేష్, ఆమనగల్లు ఉపసర్పంచ్ కోలా సైదులు, నాయకులు జోజి నర్సింగోజు ఆచారి తదితరులు అభినందనలు తెలిపారు.

# అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

కోదాడ రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త



పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కొలువై ఉన్న అభయాంజ నేయసా ్వమి ఆలయంలో మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వ హించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు, అన్నదాతల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, దాతలు కొల్లు వీరయ్య, పద్మావతి, శ్రీరామ్, రాంబాబు, స్వరాజ్యలక్ష్మి, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, ఒరుగంటి కృష్ణమూర్తి, వీరేపల్లి రామారావు, పెద్ది శేషు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపిక




కోదాడ రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త

కోదాడ పట్టణానికి చెందిన షేక్ రిజ్వాన్ ఈ నెల 9 నుండి 13 వరకు హైదరాబాద్‌లో జరిగే అండర్ 19 రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపిక య్యాడు. జులై 30న సూర్యాపేటలో జిల్లా చెస్ అ సో సి యే ్ష న్ ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ పోటీల్లో అండర్ 19 బాలుర విభాగంలో రిజ్వాన్ విజేతగా నిలిచాడు. పట్టణంలోని శ్రీ చైతన్య పాఠ శాలలో 8వ తరగతి చదువుతున్న రిజ్వాన్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ బి. గోపాలస్వామి, ఉపాధ్యాయులు షేక్ సలీం, శేఖర్, పుల్లారావు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థి రిజ్వాన్‌ను అభినందించారు.

# నివాసాల మధ్య గోవు మాంసం విక్రయాలు జరగకుండా చూడాలి

కోదాడ టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త



పట్టణంలోని 33వ వార్డులో మున్సిపాలిటీకి చెందిన శిథిలావస్థ భవనంలో గతంలో గోవు మాంసం విక్రయించే వారని ఇటీవల దాన్ని కూల్చివేయడంతో గోవు మాంసం విక్రయించే వ్యాపారులు ప్రజలు నివసించే నివాసాల మధ్య సొంత ఇళ్లతో పాటు అద్దెకు తీసుకుని గోవు మాంసం విక్రయాలు జరుపుతుండడంతో జంతు కళేబరాలు, దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సమస్యను వార్డు కౌన్సిలర్ ఖదీర్‌పాషా మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. గోవు మాంసం విక్రయదారులకు ప్రత్యామ్నాయంగా మరొక చోట వ్యాపారం నిర్వహించుకునే విధంగా చర్యలు తీసుకోవాలంటూ పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని వార్డు ప్రజలతో కలిసి కమీషనర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్బు, జాబిన్, యూసుఫ్, సైదులు, జానీ, అస్గర్‌అలీ, శంకర్, సైదులు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పాల వారోత్సవాలు

మునగాల, ఆగస్టు 1 ప్రభాతవార్త




మండల కేంద్రమైన మునగాలలోని అంగన్‌వాడీ కేంద్రం-4లో మంగళ వారం తల్లిపాల వారోత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా గర్భిణీలు, బాలింతలు, తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను గురించి అంగన్ వాడీ టీచర్ జి. సంధ్యారాణి వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు పట్టించా లన్నారు. ముర్రు పాలులో వ్యాధినిరోధక శక్తి అధికంగా ఉంటుం దని, తల్లిపాలు అమృతమన్నారు. తల్లి పాలు తాగే పిల్లలు ఆరో గ్యంగా ఉంటా రన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఆయా, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# మణిపూర్ ఘటనపై సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయం

మునగాల, ఆగస్టు 1 ప్రభాతవార్త

మణిపూర్‌లో మహిళల పట్ల అమానుషంగా ప్రవర్తించిన ఘటనపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ తీసుకున్న కీలక నిర్ణయం హర్షణీయమని సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్ ఘటనపై సుప్రీం కోర్టు మహిళా జడ్జిలతో పాటు నిపుణులతో కమిటీ వేసి సిట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, అక్కడి ప్రభుత్వం చర్యలతో సంతృప్తి చెందకుండా సిబిఐ, సిట్‌లను మాత్రమే నమ్ముకోకుండా ఘటన జరిగి మూడు నెలలు గడుస్తున్నా బాధితురాలికి న్యాయం జరగకపోవడం పట్ల మహిళా జడ్జిలతో, నిపుణులతో కమిటీ వేసి ఇంటి గుమ్మం వద్దే బాధితురాలికి సత్వర న్యాయం జరగాలని తద్వారా న్యాయ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగేలా సంవత్సరాలు గడవకుండా తక్షణమే న్యాయం జరిగేలా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పేర్కొనడం సంతోషదాయకమన్నారు. మరలా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుని దోషులకు త్వరితగతిన శిక్ష పడేలా చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు ఉండడం ప్రజలకు, బాధితులకు విశ్వాసాన్ని కలిగించడం సంతోషకరమన్నారు.

# అంటు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

నడిగూడెం, ఆగస్టు 1 ప్రభాతవార్త



తీవ్ర వర్షాల కారణంగా అంటు వ్యాధులు ప్రబలుతున్నందున గ్రామాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నా రు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పలు శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సీజనల్ వ్యాధులు కూడా ప్రబలుతున్నందున పారిశుద్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పారిశుద్య కార్మికులు సమ్మెలో ఉన్నందున తాత్కాలికంగా సిబ్బందిని నియమించి గ్రామాల్లో పనులు జరిగేలా చూడాలన్నారు. ప్లాంటేషన్ పూర్తిగావించాలని, క్రీడా ప్రాంగణాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో యర్రయ్య, ఎంపివో లింగారెడ్డి, వైద్యాధికారి లక్ష్మీప్రసన్న, ఏపీవో నగేష్ తదితరులు పాల్గొన్నారు.




# కెసిఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

కోదాడ టౌన్, ఆగస్టు 1 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్‌టిసి కార్మికుల పాత్ర మరువలేనిదని, 42 రోజుల సకల జనుల సమ్మెలో వారు నిర్వహించిన పాత్ర అమో ఘమని టిఆర్‌ఎస్ జిల్లా నాయకులు రాయపూడి వెంకటనారాయణ అన్నారు. ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేస్తూ కెసిఆర్ ప్రకటించడం పట్ల మంగళవారం కోదాడ ఆర్టీసి డిపోలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ ప్రభుత్వం ఆర్‌టిసి కార్మికులను విలీనం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.


# 108 అంబులెన్స్ కేటాయింపు హర్షణీయం

నడిగూడెం, ఆగస్టు 1 ప్రభాతవార్త

కొంత కాలంగా పలు విజ్ఞప్తులు చేసిన మీదట ప్రభుత్వం స్పందించి నడిగూడెం మ ండల కేంద్రానికి 108 అంబులెన్స్‌ను కేటాయించడం పట్ల జిల్లా పరిషత్ సాంఘిక సంక్షేమ స్థాయీ సంఘాల చైర్‌పర్సన్, జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు, జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డిలకు వారు కృతజ్ఞ తలు తెలిపారు. అత్యవసర సమయంలో ఈ అంబులెన్స్ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. అదే విధంగా స్థానిక ఆసుపత్రిలో అదనపు సిబ్బందిని నియమించి మెరుగైన వైద్య సేవలందించడం హర్షణీయమన్నారు.

# కన్నుల పండుగగా మహా సుదర్శన నారసింహా హోమం

కోదాడ రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త



పట్టణ పరిధిలోని తమ్మరబండపాలెంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వ స్వామి దేవస్థాన ఆలయంలో వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సుదర్శన నారసింహా హోమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ దంపతులు పాల్గొన్నారు. ముందుగా వారు శ్రీ వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి హోమంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ దేవాలయాలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి చేస్తున్నారన్నారు. నరసింహస్వామి అనుగ్రహంతో పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

నడిగూడెం, ఆగస్టు 1 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గాను బిఆర్‌ఎస్ నాయకులు మంగళవారం మండల కేంద్రమైన నడిగూడెం 12వ వార్డులో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రభుత్వ పథకాలతో లబ్ది పొందుతున్న వారి వివరాలను సేకరించారు. అర్హులందరికీ పథకాలను అందిస్తున్నట్లు బిఆర్‌ఎస్ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో దేశంలో అగ్రగామిగా నిలి చిందన్నారు. ఈ కార్య క్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె జలీల్ అహ్మద్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్‌రూం ఇళ్లను అర్హులకు ఇవ్వాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి

*నల్లగొండటౌన్ ఆగస్ట్ 1 ప్రభాతవార్త*



నల్లగొండ మండలంలోని అన్నారెడ్డిగూడెంలో డబల్ బెడ్‌రూం ఇళ్లను అర్హులైన వారికి కేటాయించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళ వారం నల్లగొండ ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, జడ్‌పిటిసి వంగూరి లక్ష్మయ్యలు మాట్లాడుతూ అన్నారెడ్డిగూడెంలో 75 డబల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీలో కొంతమంది అనర్హులకు కేటాయించారని తెలిపారు. దీంతో అర్హులైన వారికి నా ్యయం జరగలేదని ఆర్డీవోకు వివరించారు. దీనిపై విచారణ జరిపి అర్హులైన వారికి ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. వినతిప త్రం అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ బోదనం వెంకటరెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భిక్షాటన చేసిన గ్రామపంచాయితీ కార్మికులు

*చిట్యాల, ఆగస్టు 1 ప్రభాతవార్త*




గ్రామపంచాయితీ కారి ్మకులు మున్సిపల్ కేంద్రంలో భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామపంచాయితీ కార్మికులు సమ్మె చేస్తున్న కార్మికులను పట్టించుకోకుండా వారిని తొలగించి కొత్త వారిని పోటీ కార్మికులతో పనిచేయించాలని జిల్లా కలెక్టర్‌లకు, డిపివోలను ఆదేశించి సమ్మె చేసే కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా సమ్మె చేసే కార్మికులు పోటీ కార్మికులను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. నెలల తరబడి పెండింగ్ జీతాలు రాకపోవడంతో కుటుంబాలను పోషించుకోవడం ఇబ్బందిగా మారిందని, భిక్షాటన దా ్వరా తమ కుటుంబాలను పోషించుకోవాలని కార్మికులు భిక్షాటన చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బాలమ్మ, మహంకాళి మల్లమ్మ, గణేష్, యాదయ్య, జంగమ్మ, సులోచన, దుర్గమ్మ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డులను పర్మినెంట్ చేయాలి

*చిట్యాల, ఆగస్టు 1 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలోని హోంగార్డులందరినీ పర్మినెంట్ ఉద్యోగులుగా చేస్తామని శాసనసభలో సీఎం కెసిఆర్ హామీ ఇచ్చారని, అనివార్య కారణాల వలన ఈ ఫైల్ పెండింగ్‌లో ఉన్నదని ముఖ్యమంత్రి హామీలు అమలు చేసే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు హోంగార్డులు మంగళవారం వినతిపత్రం అందజేశారు.

## ఘనంగా స్వామి వారి మాస కళ్యాణోత్సవం

*నార్కట్‌పల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త*

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా స్వామి అమ్మవార్ల మాస కళ్యాణోత్స వం అత్యంత వైభవంగా శాస్త్రోక్తంగా అర్చక బృందం ఆధ్వర్యంలో నిర్వ హించారు. మంగళవారం స్వామి వారి మహామండపంలో వధూవరులుగా వేంచేసి ఉన్న స్వామి అమ్మవార్లకు భక్తుల సమక్షంలో వేదమంత్రోచ్ఛ రణమధ్య కళ్యాణోత్స వాన్ని నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. స్వామి వారి మాసకళ్యాణోత్స వంలో పాల్గొని భక్తులు తమ కోరికలను తీర్చుకోవచ్చని అర్చకులు తెలిపారు.

# అక్రమ ఇంటి నిర్మాణాలపై చర్యలేవి..?

### - పంచాయితీ నోటీసుల కాలపరిమితి గడిచినా ఫలితం శూన్యం

*మునుగోడు ఆగస్ట్ 1 ప్రభాతవార్త*



గ్రామస్థాయిలో గ్రామ కంఠం మరియు ప్రభుత్వ భూములను కాపాడవలసిన పంచాయితీ కార్యదర్శి నిర్లక్ష్యం వ లన కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ గ్రామకంఠం భూములను కొంతమంది వ్యక్తులు కబ్జా చేసుకుని యధేచ్ఛగా అక్రమంగా ఇంటి నిర్మాణం చేపట్టిన విషయం గ్రామస్తులను కలిచివేస్తుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని చీకటి మామిడి గ్రామ పంచాయితీలో కొంతమంది ఉన్నత కుటుంబీకుల సభ్యులు గ్రామంలోని ప్రభుత్వ భూములపై కన్నేసి కబ్జాచేసుకొని ఇంటి నిర్మాణం చేపట్టారు. ఇట్టి అక్రమ కబ్జా ఇంటి నిర్మాణం విషయంపై పలుమార్లు గ్రామ పంచాయితీ కార్యదర్శిగా విన్నవించినా పట్టింపు లేదని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామ పంచాయితీ పాలకవర్గ సమావేశంలో ఈ ప్రస్తావన లేవనెత్తి గ్రామ పంచాయితీ నుండి ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని పాలకవర్గ సభ్యులు పంచాయితీ కార్యదర్శి ఆదేశించారు. అయినా పట్టింపు లేకుండా గ్రామ పంచాయితీ కార్యదర్శి అ క్రమ ఇంటి నిర్మాణానికి విద్యుత్ కనెక్షన్ కోసం కాసులకు ఆశపడి గ్రామంలోనే నివాసం ఉంటున్నట్లుగా ధృవీకరణ ఇచ్చారు. ఈ విషయంపై గ్రామస్తులు పంచాయితీ కార్యదర్శికి ఫిర్యాదు చేయగా అక్రమ ఇంటిదారుడికి మార్చి నెలలో అక్రమ ఇంటి నిర్మాణం నిలిపి వేయాలంటూ మొదటి నోటీసు అందజేశారు. అక్రమ ఇంటి నిర్మాణదారుడు నోటీసులు లెక్క చేయకుండా వేగవంతంగా ఇంటి నిర్మాణం చేపట ్టరు. అక్రమ ఇంటి నిర్మాణదారుడికి, పంచాయితీ కార్యదర్శికి సాన్నిహిత్యం వల్లనే నోటీసులను లెక్క చేయకుండా నిర్మాణం చేపడుతున్నాడని తెలిసిన గ్రామస్థులు మండల పంచాయితీ అధికారికి ఫిర్యాదు చేశారు. పై అధికారి ఆదేశాల మేరకు జూన్‌నెలలో అక్రమ ఇంటి నిర్మాణం నిలిపి వేయాలంటూ లేని ఎడల పంచాయితీ రాజ్ చట్టం 2018 ప్రకారం చర్యలు తీసుకోబడునని రెండవ నోటీసు అందజేశారు. ఈ నోటీస్‌పై అక్రమ ఇంటి నిర్మాణదారుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 59 జీవోలో క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నానని అందుకు సంబంధించిన ఆధారాలు పత్రాలను పంచాయితీ కార్యదర్శికి సమర్పించారు. గ్రామస్తులు ప్రభాతవార్తను సంప్రదించగా గత నెల 23న కబ్జాదారులకు అండగా పంచాయితీ కార్యదర్శి అనే కథనం ప్రచురించడమైంది. వెంటనే అక్రమ ఇంటి నిర్మాణంపై పంచాయితీరాజ్‌చట్టం 2018 ప్రకారం చర్యలు తీసుకోబడునని మండల అభివృద్ధి అధికారి స్పందించి పంచాయితీ కార ్యదర్శి ద్వారా మూడవ నోటీస్‌ను అందించారు. అయినా కబ్జాదారులు నోటీసులు లెక ్క చేయకుండా అక్రమ నిర్మాణం పూర్తిదశ వరకు తీసుకు వస్తున్నారు. గ్రామ పంచాయితీ నోటీసుల కాలపరిమితి గడిచినా ఫలితం లేకపోవడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇప ్పటికైనా మండల అధికారులు చొరవ తీసుకొని అక్రమ కబ్జా ఇంటి నిర్మాణ దారులపై చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## తెలంగాణ సాహిత్యానికి సూర్యచంద్రులు దాశరధి, సినారేలు

*నార్కట్‌పల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త*




తెలంగాణ సాహిత్యానికి సూర్యచంద్రులు దాశరధి కృష్ణమాచార్యులు మరియు డా॥సి.నారాయణరెడ్డిలు అని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సి.హెచ్ గోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాశరధి మరియు సినారేల జయంతి ఉత్స వాలలో భాగంగా ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేసి స్మారక ఉపన్యాసం చేసి మాట్లాడారు. తమ చిన్ననాటినుండి వారిరువురి పాటలను, సాహిత్యాలను వింటూ చదువుతూ పెరిగామని, విలువలతో కూడిన సాహిత్యం వారిద్దరి సొంతమని అన్నారు. తెలుగుతనానికి నిలువెత్తు సంతకం సినారే అని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్యులు సూర్య ధనంజయ కొనియాడారు. దాశరధి శ్రమజీవుల , బడుగు వర్గాల పక్షంలో నిలబడి స్వతంత్ర పోరాటం చేసి జైలుకు సైతం వెళ్ళిన మహా నాయకులు దాశరధి అని ఆచార్య సాగి కమలాకర్ శర్మ అన్నారు. ఈ సందర్భంగా తెలుగుశాకలో జెఆర్ఎఫ్, నెట్, సెట్‌లను సాధించిన వేముల శేఖర్, అనిల్ కుమార్, రవి కిరణ్ ఉపకులపతి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణప్రియ, ఓఎస్‌డి విసి అల్వాల రవి, ఆడిసెల్ డైరెక్టర్ అంజిరెడ్డి, తెలుగుశాఖ అధ్యాపకులు ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సకాలంలో సర్టిఫికేట్లు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలి: మహ్మద్ యూసుఫ్ జానీ

*కేతేపల్లి, ఆగస్టు 01, ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కెసిఆర్ తోఫా కింద మైనార్టీలకు లక్ష రూపాయల పథకం కొరకు ఇన్‌కమ్ క్యాస్ట్ సర్టిఫికేట్లను ఆన్‌లైన్‌లో జత చేయుట కొరకు ముస్లిం మైనార్టీ అభ్యర్థులు ఎమ్మార్వో ఆఫీసులో దరఖాస్తులు చేసుకొని సకాలంలో సర్టిఫికేట్లు అందక ఇబ్బందులు పడుతున్నారు. తహసీల్దార్ ఆఫీస్‌లో దరఖాస్తుల పరిశీలించి వెంటనే సకాలంలో సర్టిఫికేట్లను ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కేతేపల్లి మండల ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ యూసుఫ్ జానీ విజ్ఞప్తి చేశారు.

## దున్నపోతుకు వినతి పత్రం అందజేసి నిరసన తెలిపిన కార్మికులు

*నార్కట్‌పల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త*



గత 27 రోజులుగా రాష్ట్ర వ్యాపనత నిరవధిక సమ్మె చేపడుతూ తమ న్యాయ పరమైన డిమాండ్లను తీర్చాలని కోరుతూ చేపట్టిన సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేకపోవడం పట్ల గ్రామ పంచాయితీ కార్మికులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. సోమవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఎక్కడ ఆకూడ ఆతమ ప్రస్తావన రాకపోవడం పట్ల అసహనం వ్యకనతం చేస్తూ మంగళవారం తమ నిరసనలో భాగంగా మండల కేంద్రం లో దున్నపోతుకు వినతి పత్రాన్ని అందజేసి తమ ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఇప్పటికైనా తమ డిమాండ్లను పరిగణలోకి తీసుకుని న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సిఐటియు ఉపా ధ్యక్షుడు నరసింహ, మండల అధ్యక్షుడు మంద యల్లయ్య, నాయకులు ఎండి.గౌసుద్దీన్, శివ శంకరప్ప, వర్రె నరసింహ, సామ సునీత, గోసుల వెంకటేశం, చిక్కుల రమేశ్, దండు లింగయ్య, మంద శంకర్, ఈసం అందాలు, యాదమ్మ, మంద పరశురాం, గ్రామపంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నోటు పుస్తకాల పంపిణీ

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం జనగాం గ్రామ పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో శ్రీ వైష్ణో ్దేవి ఫౌండేషన్ ఆధ ్వర్యంలో స్థానిక ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడి పాఠశాలలో మంగళవారం నోటు పుస్తకాలు, గ్యాస్ స్టౌవ్‌లను పంపిణీ చేశారు. ఈ కార ్యక్రమంలో ఫౌండేషన్ ఛైర్మన్ పన్నాల రవీందర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ తూర్పింటి శివప్రసాద్, కో-ఆర్డినేటర్ గూడె లింగస్వామి, సర్పంచ కురుమిద్దె కళమ్మ నాగరాజు, ఉప సర్పంచ వంగూరి శ్రీశైలం యాదవ్, ఉపాధ్యాయులు శ్రీదేవి, వసుమతి, ఫౌండేషన్ సభ్యులు రమేష్, గణేష్, వెంకటేశం, రమేష్, ఐశ్వర్య, గ్రామ ప్రజలు బాలరాజు, రాజు తదితరులున్నారు.

# స్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయాలి

**- ప్రభుత్వ పాఠశాలల ఖాళీ స్వీపర్ పోస్టులు భర్తీ చేయాలి**

**- జిల్లా పరిషత్ డిప్యూటి సిఈఓకు వినతి**

*నల్లగొండటౌన్ ఆగస్ట్ 1 ప్రభాతవార్త*



రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పరిషత్, మండల పరిషత్ స్కూళ్లలో గత 50 సంవత ్సరాలుగా పని చేస్తున్న స్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున ్న ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి సరికాదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అన్నారు. మంగళవారం నల్ ్లగొండ జిల్లా పరిషత్ ముందు తెలంగాణ రాష్ట్ర, జిల్లా, మండల పరిషత్ స్కూల్ స్వీపర్ల సంఘం ఆధ్వర్యంలో 34వరోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం జిల్లా పరిషత్ డిప్యూటి సిఈవో జి.కాంతమ్మకు వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈసందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ అతి తక్కువ రూ.1623లు, రూ.4వేల వేతనాలు చెల్లిస్తూ వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. జీవితాంత ం స్కూల్ స్వీపర్లుగా పని చేస్తూ మరణించిన కుటుంబాలను కనీసం కనికరించలేదని, మరణించినపుడు చావు ఖర్చులు కూడా ఇవ్వలేదని అన్నారు. మరణించిన స్వీపర్ల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని, వయసు పైబడిన వారికి రూ.15లక్షలు రిటైరె ్మంట్ బెనిఫిట్ ఇచ్చి రూ.10,500లు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్వీపర్లను పర్మినెంట్ చేసి ఖాళీ పోస్ ్టలు భర్తీ చేసే వరకు ఇతర సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటాలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ నిరాహార దీక్షలో తెలంగాణ రాష్ట్ర మండలపరిషత్, జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు పనస నరసింహగౌడ్, ఉపాధ్యక్షులు ఎండి.సత్తార్, పి.ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఎండి.అనీఫ్, కె.యాదగిరి, మహిళ అధ్యక్షురాలుపూలమ ్మ, ఎం.నాగయ్య, లింగయ్య, ఎం.దేవి, కోటయ్య, వెంకటనారాయణ, ఎన్.స్వామి, చెన్న కృష్ణయ్య, నాగయ్య, కృష్ణవేణి, సోమలింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భూమి, కూలి పోరాటాలే కామ్రేడ్ కృష్ణమూర్తికి నిజమైన నివాళి

**- వర్ధంతి సభలో నారి ఐలయ్య**

*నల్లగొండటౌన్ ఆగస్ట్ 1 ప్రభాతవార్త*



తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, వ్యవసాయ కార్మిక సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 17వ వర్ధంతి సందర్భంగా మంగళవారం దొడ్డి కొమరయ్య భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం నల్లగొండ జిల్లా ప్రధానకార్యదర్శి నారీ ఐలయ్య మాట్లాడుతూ కా.అమరజీవి కాచం కృష్ణమూర్తి భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం ప్రారంభమైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఉద్యమం అంచెలంచెలుగా ఎదిగి నిజాం నిరంకుశ రాజరికాన్ని అంతం చేసి భూస్వాముల నుంచి 10లక్షల ఎకరాల భూమిని స్వాధీనం చేసుకొని భూమిలేని పేదలకు పంచడం జరిగిందన్నారు. 3వేల గ్రామాలను విముక్తి చేసి ఈ గ్రామాలలో ప్రజారాజ్యం ఏర్పాటుచేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండా శ్రీశైలం, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, నలపరాజు సైదులు, మహిళ కూలీల జిల్లా కస్వీనర్ దండెంపల్లి సరోజ, జిల్లా ఆఫీస్ బేరర్స్ కత్తుల లింగస్వామి, మన్నెం భిక్షం, గండమల రాములు, నల్లగొండ మండల అధ్యక్ష, కార్యదర్శులు కట్ట అంజయ్య, గోలి నర్సింహ, పట్టణ అధ్యక్షులు రుద్రాక్ష యాదయ్య, తెలకలపల్లి శ్రీను, బోడ ఇస్తారితదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మండల యువజన నాయకులు మేకల అమరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

*గుర్రంపోడ్, ఆగస్టు 01, ప్రభాతవార్త:*



గుర్రంపోడ్ మండల సీనియర్ నాయకులు మేకల వెంకట్‌రెడ్డి కుమారుడు మండల యువజన నాయకులు మేకల అమరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు గుర్రంపోడ్‌లోని వారి ఇంటి వద్ద ఘనంగా జరిగినాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిధిగా ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ పాల్గొని కేక్ కట్‌చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వజ్జ ధనుంజయ, మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి సామల బొజ్జయ్య, సర్పంచులు ఒడిత్య నాగరాజునాయక్, చాడ చక్రవర్తి, జక్కల భాస్కర్, పోలే రామచంద్రం, బాల్‌రెడ్డి, బద్రి యాదయ్య, అయితరాజు యాదయ్య, దాసురు నాయక్, మండల సీనియర్ నాయకులు మంచికంటి ప్రసాదు, రేపాక పుల్లయ్య, కామల్ల రాములు, మండల సంయుక్త కార్యదర్శి పోలే చక్రవర్తి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు మర్ల రమేష్, టివైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెలుగు శంకర్, మండల యువనాయకులు ఆవుల కుమార్, మేడి లింగయ్య, కొండపల్లి గిరి, అశోక్, సయ్యద్‌బాబా, బొమ్ము లింగస్వామి,బుష్పాక రమేష్, కున్‌రెడ్డి శంకర్‌రెడ్డి, రమేష్, మోపూరి గోవర్ధన్‌చారి, నిరసనమెట్ల శ్రీను, కుందారపు యాదగిరి, తరి యాదయ్య, జాల చంద్రయ్య, చామకూరి ఉపేందర్, నకినబోయిన మహేందర్, పోలేపల్లి రాంబాబు, మైదాసు లింగస్వామి, జాల రవి, సల్వాది రజనీకాంత్, అందుగుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వేములపల్లి ఎస్ఐగా దాచేపల్లి విజయ్‌కుమార్

*వేములపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త*

వేములపల్ ్లి నూతన ఎస్ఐగా దాచేపల్లి విజయ్‌కుమాత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎస్ఐగా పనిచేస్తున్న ఎన్.శ్రీను నల్లగొండ సిసిఎస్‌కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో కట్టంగూరు ఎస్ఐగా పనిచేస్తున్న దాచేపల్లి వినయ్‌కుమార్‌ను నియమిస్తూ జిల్లా ఎస్పి ఉత్తర్వులు జారీ చేశారు.

**శాంతి భద్రతల పరిరక్షణకు కృషి: విజయ్‌కుమార్**

మండలంలోని ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీ నాయకులందరి సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని వేములపల్లి నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన దాచేపల్లి విజయ్ కుమార్ అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పకడ్బందీగా అమలు చేసి రోడ్డు ప్రమాదాల నివారించేందుకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. మండల ప్రజలు తమ ప్రాంతాల్లో జరిగే చట్ట వ్యతిరేకమైన కార్యాకలాపాలపై పోలీసులకు సమాచారం అందించి నేరాలు అదుపులో ఉంచేందుకు సహకరించాలని ఆయన కోరారు. నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన దాచేపల్లి విజయ్ కుమార్‌కు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.





# నీటి సరఫరాలో నిర్లక్ష్యం వీడాలి

**- మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కె.వి.రమణాచారి**

*నల్లగొండటౌన్ ఆగస్ట్ 1 ప్రభాతవార్త*



నీటి సరఫరాలో నిర్లక్ష్యం వీడాలని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కెవి.రమణాచారి సంబంధిత సిబ్బందికి సూచించారు. మంగళవారం పట్టణంలోని పానగల్‌రోడ్డులోని ఫిల్టర్ బెడ్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు అవసరానికి మించి నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. రూరల్‌కు సంబంధించి 16 ఎంఎల్, నల్ ్లగొండ మున్సిపాల్టీకి సంబంధించి 16 ఎంఎల్ నీటిని సప్లై చేస్తున్నట్లు పేర్కొన్నారు. మోటార్లు నిరంతరం నడుస్తున్నాయని కావలసిన జనరేటర్‌ను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. వర్షాకాలం దృష్ట్యా టర్బోటెస్ట్, రెసిడ్యూల్ క్లోరిన్ టెస్టుల శాతాన్ని పెంచాలని, ఓవర్‌హెడ్ ట్యాంకుల వద్ద టెస్టులు చేయాలని సూచించారు.నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం రాకుండా నీటిని సరఫరా చేయాలని సూచించారు. ఎవరు నీటిని దుర్వి నియోగం చేయవద్దని, మోటార్లను బిగించవద్దని, నల్లాలను కట్టివేయాలని, సకాలంలో నీటి బిల్లులు చెల్లించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ ఏఈ దిలీప్, రవీందర్, ఏసిపి నాగిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, వాటర్ సప్లై సిబ ్బంది పాల్గొన్నారు.

# సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

*కొండమల్లేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త*

అంతర్గత సిసి రోడ్ల నిర్మాణంతో తండాలకు మహర్దశ చేకూరుతుందని సర్పంచ్ రమావత్ అనితరాములు నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని గుర్రపుతండా గ్రామంలో ఎఫ్‌డిఎఫ్ నిధులు రూ.20లక్షలతో పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయితీ పరిధిలోని అన్ని తండాలలో దశలవారీగా అండర్ గ్రౌండ్ నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. సిఎం కెసిఆర్ తండాలను గ్రామపంచాయితీలుగా మార్చి తమ తండాలను తామే అభివృద్ధి చేసే అవకాశం కల్పించడంతో నేడు తండాలకు కూడా పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు, తెలంగాణ రాష్ట్రం వచ్చాక మన తండా ఎంత అభివృద్ధి చెందిందో తండా వాసులు ఆలోచించాలన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో జయరాం బావోజీ, హనుమంతు నాయక్, రామ్‌కోటి పాల్గొన్నారు.

# దరఖాస్తు చేసుకోవాలి

*కొండమల్లేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త*

మండలంలోని గున్యానాయక్‌తండాలోని దేవత్‌పల్లి గేట్ సమీపంలో గల తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో పార్ట్‌టైమ్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ ఇంద్రావతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పిజిటి ఫిజికల్ సైన్స్, జెల ఫిజిక్స్ సబ్జెక్టులకు ఆంగ్ల మాధ్యమంలో బోధించుటకు అర్హులైన ఆసక్తిగల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు దేవత్‌పల్లి గేట్ సమీపంలోగల తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో అర్హత ధృవీకరణ పత్రాలు జీరాక్స్‌లతో ఈనెల 3వ తేదీ సాయంత్రం 4గం.ల వరకు దరఖాస్తులు సమర్పించాలని అన్నారు. దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు డిగ్రీలో 55శాతం, బిఈడిలో 50శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి, టెట్ అర్హత కలిగిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఇంద్రావతి తెలిపారు. మరిన్ని వివరాలకు ఈకింది ఫోన్ నంబర్ 8333925377కు సంప్రదించాలని అన్నారు.

# కృష్ణమూర్తి జీవితం నేటి తరానికి ఆదర్శనీయం



**చిట్యాల రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త**

పేదలకు భూములు సాధించి పెట్టిన కృష్ణమూర్తి జీవితం నేటి యువతరానికి, సమాజానికి ఎంతో ఆదర్శనీయమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి అన్నారు. చిట్యాల మండలం నేరడ గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట విప్లవ యోధుడు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు కాచం కృష్ణ మూర్తి 17వ వర్ధంతిని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లింగస్వామి మాట్లా డుతూ తెలంగాణ ప్రాంతంలో జరిగిన వీర తెలంగాణ విప్లవ పోరాటం లో ప్రత్యక్షంగా పాల్గొని దొరలకు, జాగీర్ధార్లకు, భూస్వాములకు వ్యతి రేకంగా ఉద్యమాలు నిర్వహించారన్నారు. పేదలకు భూములు పంచాలని, కూలీ ధర పెంచాలని, వెట్టి చాకిరీ రద్దు చేయాలని అనేక పోరాటాల్లో పాల్గొని వాటికి ఎదురొడ్డి జైలు జీవితాన్ని అవలీలగా ఎదుర్కొని సంవత్సరాల తరబడి అజ్ఞాతవాస జీవితం గడిపారని తెలిపారు. కృష్ణమూర్తి లాంటి పోరాట యోధుల జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని పోరాటాలు కొనసాగించాల్సిన అవసరం నేటి తరంపై ఉన్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కల్లూరి కుమారస్వామి, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి ఎల్లయ్య, నాయకులు చిలువేరు భిక్షం, ఐతరాజు కృష్ణయ్య, వరికుప్పల యాదయ్య, ఐతరాజు అంజయ్య, గొలుసుల అంజయ్య, ఐతరాజు నర్సింహా, కల్లూరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## షాప్స్ అండ్ స్ట్రీట్ వెండర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**చిట్యాల రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త**

మండల పరిధిలోని వెలిమినేడు గ్రామంలో జాతీయ రహదారికి ఇరు వైపులా ఉన్న షాప్స్ అండ్ స్ట్రీట్ వెండర్స్ అసోసియేషన్ సభ్యులు మంగళ వారం సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సభ్యులందరి సమక్షంలో ఎన్నుకున్నారు. అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా లోడె చిరంజీవి, ఉపాధ్యక్షులుగా చింతకాయల శివకృష్ణ, నాతి శ్రీను, ప్రధాన కార్యదర్శిగా పున్న మురళి, సహాయ కార్య దర్శులుగా మామిడి యాదయ్య, జురీగల నరేందర్, ఎగే లింగస్వామి, కోశాధి కారిగా తోట రాము, గౌరవాధ్యక్షులుగా నేలంటి వెంకటరమణ, బొంతల రామకృష్ణా రెడ్డిలను సభ్యులందరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనం తరం నూతనంగా ఎన్నికైన వారందరిని సభ్యులు శాలువాలతో సత్క రించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన అధ్యక్షుడు చిరంజీవి మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి, వ్యాపారుల సమస్యలను పరిష్కరించడంలో కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాపారులందరూ పాల్గొన్నారు.

# బిడ్డకు తల్లి పాలు అమృతం లాంటివి

**చిట్యాల, ఆగస్టు 1 ప్రభాతవార్త**



అప్పుడే పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలు పట్టించినట్లయితే అమృతం లా పనిచేస్తాయని జిల్లా వెల్ఫేర్ అధికారి కృష్ణవేణి అన్నారు. చిట్యాల మున్సిపాలిటీలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో చేపట్టిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలని ఇది బిడ్డకు మొదటి టీకాగా పనిచేస్తుందని, ముర్రుపాలు అనేది బిడ్డకు అమృతంలా పని చేస్తాయని వివరించారు. తల్లి తన బిడ్డకు ఇచ్చే మొట్టమొదటి కానుక ఈ ముర్రు పాలు అని వివరించారు. బిడ్డకు రోగనిరోధకశక్తిని పెంచి వ్యాధుల బారి నుండి రక్షిస్తాయని, బిడ్డ మనుగడకు, అభివృద్ధికి అవసరమైన పోషకాలను ఈ ముర్రు పాలు అందజేస్తాయని ఆమె తెలిపారు. మండల వైద్యాధికారి కిరణ్ మాట్లాడుతూ పోషక విలువలతో కూడన ఆహారాన్ని గర్భిణీలు, బాలింతలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపివో కవిత, ఎసిడిపివో వెంకటమ్మ, హెల్త్ సూపర్వైజర్ నరసమ్మ, కళ్యాణ చక్రవర్తి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా, అంగన్ వాడీ టీచర్లు అపర్ణ, దాడి అరుణ, బుజ్జమ్మ, జ్యోతి, శోభారాణి, కృష్ణవేణి, పుష్పలత, వరమ్మ, జానకమ్మ, అరుణ, ఇందిర, ఆయాలు, గర్భిణీలు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబాలకు చేయూత

**చిట్యాల రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త**



మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన సామ యాదిరెడ్డి, సుంకరి యాదమ్మ, పాకాల లక్ష్మయ్య, గుర్రం జ్యోతి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిలు కంచర్ల మల్లారెడ్డి ట్రస్టు ద్వారా ఒక్కో భాదిత కుటుంబానికి రూ. 10 వేల చొప్పున పంపించిన రూ. 40 వేల నగదును ట్రస్టు సభ్యులు, పార్టీ నాయకులు మంగళవారం అంద జేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సుంకరి యాదగిరిగౌడ్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజు గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆవుల నర్సింహా, సాగర్ల భిక్షం, ఆడెపు భిక్షం, పాకాల లింగస్వామి, గుర్రం లింగస్వామి, గుర్రం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

**నకిరేకల్, ఆగస్ట్ 01 ప్రభాతవార్త :**

ఆర్‌టిసి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని ముఖ్య మంత్రి కేసిఆర్ హామీ ఇచ్చి టిఎస్ఆర్‌టిసి ప్రభుత్వంలో విలీనం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో మంగళవారం ముఖ్య మంత్రి కేసిఆర్ చిత్ర పటానికి బిఆర్‌టియూ రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసినట్లు బిఆర్‌టియూ ఉపాధ్యాక్షుడు సిలివేరు ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల మారయ్య, గాదె నిర్మల తదితరులు ఉన్నారు.






## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**నకిరేకల్, ఆగస్ట్ 01 ప్రభాతవార్త :**



నకిరేకల్ మున్సిపాలిటిలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధికారులను ఆదేశించారు. నకిరేకల్‌లో రూ.4.64 కోట్లతో నిర్మిస్తున్న మినిట్యాంక్‌బండ్ సుందరీకరణ పనులు, ఎర్రకుంట సమీపంలో రూ.1కోటితో స్మశాన వాటిక నిర్మాణ పనులు, రూ.1 కోటితో ముస్లీంలకు షాదీ ఖానా, ఖబరస్తాన్, రజక కులస్థులకు ఆధు నిక ధోబి ఘాట్ నిర్మాణ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు, అధికారులు ఉన్నారు.

## పంట నష్టపోయిన రైతాంగాన్ని నష్టపరిహారం చెల్లించాలి

**నకిరేకల్, ఆగస్ట్ 01 ప్రభాతవార్త :**




పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేలు నష్టపరిహారం ఇవ్వాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి డిమాండ్ చేశారు. నకిరేకల్‌లోని యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో సుమారు 25 మండలల్లో 300పైగా గ్రామాలలో 33వేల వందల ఎకరాలలకు పైగా పంట నష్టం వాటి ల్లిందన్నారు. వరి, నిమ్మ, బత్తాయి, కూరగాయలు పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం ఇవ్వాలన్నారు. రైతులకు రుణమాఫీ చేయాలని, కొత్తగా విత్తనాలు, ఎరువులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా వైద్య సౌకర్యాలు అందించాలన్నారు. విద్యుత్, రోడ్డు సౌకర్యాలు పునరుద్దరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుట్ట సత్యం, జానపాటి దేవయ్య, పసుపులేటి సోమయ్య, పుట్ట కలమ్మ, సాయిలు, పిట్టల అనిల్, వెంకన్న తదితరులు ఉన్నారు.

## అన్నంపట్లలో తల్లిపాల వారోత్సవాలు

**బీబీనగర్, ఆగస్టు 1 ప్రభాతవార్త**




బీబీనగర్ మండలం అన్నంపట్ల గ్రామంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం తల్లులకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. వేడుకల్లో సర్పంచు బొక్క వసుమతి జైపాల్‌రెడ్డి, ప్రాధానోపాధ్యాయులు ఎలుగు లింగయ్య, అంగన్‌వాడి టీచర్ ధనలక్ష్మీ, ఆయా బాలమని, కార్యదర్శి బాలలక్ష్మీ, ఫీల్డ్ అసిస్టెంట్ స్వప్న, తల్లులు, పిల్లలు తదితరులున్నారు.

# ప్రభుత్వ పథకాల లబ్దిదారులు ప్రచారకర్తలు : ఎమ్మెల్యే భగత్





**త్రిపురారం,1ఆగష్టు,ప్రభాతవార్త :** దేశానికి దిక్సూచిలా ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న పలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్దిదారులే ప్రచార కర్తలుగా వ్యవహరించి రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ని గెలిపించాలని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో 64మంది లబ్దిదారులకు మంగళవారం కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను అందజేశారు.అనంతరం తహసీల్దార్ కెసి ప్రమీల అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలను తెలంగాణరాష్ట్ర ప్రభుత్వంలో అమలు చేస్తున్నారని,ఈ పథకాలపై లబ్దిదారులు చర్చ జరపాలన్నారు. మిషన్ భగీరథ,24గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, కెసిఆర్‌కిట్లు, పేదలకు మెరుగైన నాణ్యమైన ప్రభుత్వ వైద్యం తదితర పథకాలు అందిస్తున్న కెసిఆర్ ప్రభుత్వాన్ని దీవించాలన్నారు.ఈ నియోజకవర్గంలో సుదీర్ఘకాలం ఈ ప్రాంత ప్రజల ఓట్లతో అధికారంలో కొనసాగిన వ్యక్తి ఏనాడైనా సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు పంపిణి చేశారా అని ప్రశ్నించారు. నిత్యం ప్రజలతో మమేకం అయిన తనకు ప్రజల అండ ఎప్పుడూ ఉంటుందని అన్నారు.ఎన్నికలప్పుడు వచ్చేవారిని నమ్మి మోసపోవద్దని, మీలో ఒకరిగా ఉంటున్న తనలాంటి నాయకులను విశ్వసించాలన్నారు.సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.

**బిఆర్ఎస్‌లో పలువురి చేరిక:**

మండల కేంద్రానికి చెందిన వల్లబ్‌దాస్ గురువయ్య ఆధ్వర్యంలో పలువురు బిఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనుముల పాండమ్మ, ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు బి.నరేందర్, పామోజు వెంకటాచారి, ఆర్ఐలు గుండెబోయిన సైదులు యాదవ్, వంగూరిరఘూన్సీ, నాయకులు రామచంద్రయ్య, జానయ్య, మాద ధనలక్ష్మి,ఎంపిటిసి అంబటి రాము, సర్పంచులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, సుశీల్‌నాయక్,జొన్నలగడ్డ రమేష్‌రెడ్డి, మద్దూరి శ్రీనివాస్, అడవయ్య, అవిరెండ్ల వీరయ్య, ఏఎంసీ డైరెక్టర్లు తిక్కనబోయిన నాగరాజుయాదవ్, దైదరవి, షేక్ ఖాసీం, దళితబంధు డైరెక్టర్ మడుపు వెంకటేశ్వర్లు, గుండెబోయిన వెంకన్న, చందునాయక్, సైదులు,తదితరులు ఉన్నారు.

# సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్‌లో చేరికలు : ఎమ్మెల్యే చిరుమర్తి

**కేతేపల్లి, ఆగస్టు 01, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బిఆర్ఎస్‌లో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేతేపల్లి మండలం భీమారం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 80మంది ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, గ్రామ సర్పంచ్ బడుగుల శ్రీనివాస్ యాదవ్, చిముట వెంకన్న, బడుగుల ఉపేందర్ యాదవ్, గుణగంటి నాగరాజు, గుడపూరి వెంకటయ్య సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యులు కోట విజయ సైదులు, కోట శ్రీను, ఈట మహేష్, కోట సతీష్, రమేష్, మల్లేష్,



గూడపురి పాపయ్య, బాల, ఎలీషయ్య, సుందరి, మారయ్య, లాజర్, అబ్రహం, మమతా, నాగరాజు, చంటి, ధనయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన నాగేశ్వరరావు

**సూర్యాపేట, జనవరి 01,ప్రభాతవార్త:** సూర్యాపేట జిల్లా పోలీసు అదనపు ఎస్పిగా నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఐపీఎస్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఎస్పీ శుభాకాంక్షలు తెలిపినారు, సిబ్బంది సంక్షేమానికి, సమాజంలో శాంతిభద్రతల రక్షణకు కృషి చేయాలని ఎస్పిగారు కోరినారు. అనంతరం అదనపు ఎస్పీగా



బాధ్యతలు స్వీకరించి విధుల్లో జాయిన్ అయినారు.

# ఓయులో డాక్టరేట్ సాధించిన మండల వాసి నకిరేకంటి మధు

**పెన్‌పహాడ్, ఆగస్టు 1 ప్రభాతవార్త :** సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం నారాయణగూడెం గ్రామానికి చెందిన నకిరేకంటి మధుకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డిపార్టుమెంట్‌లో డీప్ లెర్నింగ్ బేస్డ్ డేటా ఎనాలసిస్ ఫర్ సెక్యూర్ ఆన్‌లైన్ సోషల్ నెట్‌వర్క్ ఫ్రేమ్ వర్క్ అనే అంశం మీద పరిశోధన గ్రంధాన్ని సమరి ్పంచగా తనకు డాక్టరేట్ వచ్చిందని డాక్టర్ నకిరేకంటి మధు మంగళవారం తెలిపారు. మధు గతంలో కూడా వివిధ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జర్నల్స్ రాశారు. ఈ సందర ్భంగా మధు తల్లిదండ్రులు నకిరేకంటి వెంకటకయ్య, మాణిక్యమ్మలకు మామ- అక్క రమేష్, లలిత, చెల్లి స్వప్న, కుటుంబ సభ్యులకు, పరిశోధనా సూపర్‌వైజర్ డాక్టర్ వి.బి నరసింహ, ఐటి బిఓస్



ప్రొఫెసర్ వెంకట్‌దాస్, ఐటి డీన్ ప్రొఫెసర్ సుధ, హెచ్‌వోడి ప్రొఫెసర్ శ్యామల, ఇతర టీచింగ్, నాన్‌టీచింగ్, బంధుమిత్రులకు, గ్రామ ప్రజలకు కృతజ ్ఞతలు తెలిపారు. చిన్నప్పటి నుండి కష్టపడేతత్వం ఉన్న మధుకు ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ రావడం అభినందనీయమని ఆయన చిన్ననాటి స్నేహితులు ఆకారపు సైదులు, సూర రవి, లక్కపాక హుస్సేన్, సుంకరి నరేందర్, గురువులు, మండల, గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మార్గంలో సమాజ అభివృద్ధికి తన వంతు కృషి

## యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా టీ.వినయ్‌కుమార్ కృష్ణారెడ్డి బాధ్యతలు స్వీకరణ





**భువనగిరి, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్‌గా టీ.వినయ్ కృష్ణారెడ్డి బాధ్యతను స్వీకరించారు. బదిలీపై వెళ్ళిన కలెక్టర్ పమేలా సత్పథిని రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయమని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. నూతన కలెక్టర్ కృష్ణారెడ్డికి జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఈ. భాస్కరరావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి, భువనగిరి ఆర్డీవో అమరేందర్, జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు జర్నలిస్టులు స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని దర్శించుకున్నారు.

## ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డికి ఘన సన్మానం



**వలిగొండ, ప్రభాతవార్త :** భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి సహకారంతో మండలంలోని కంచనపల్లి నుండి భువనగిరి మండలం ఎర్రబెల్లి వరకు ఉన్న బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన సందర్భంగా మంగళవారం కంచనపల్లి గ్రామస్తులు హైద్రాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దిటి సత్తిరెడ్డి, జక్క శంకర్‌రెడ్డి, బాలకృష్ణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఎస్ఐ శ్రీనుకు వీడ్కోలు సన్మానం



**వేములపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త :**వేములపల్లి ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ ఎన్.శ్రీను నల్లగొండ సిసిఎస్‌కు బదిలీ అయ్యారు. ఈసందర్భంగా బదిలీపై వెళ్తున్న శ్రీనును మంగళవారం పోలీస్ స్టేషన్ సిబ్బందితోపాటు రావులపెంట గ్రామానికి చెందిన శీలం జగన్, పసుల రమేష్, జంగిలి ఎల్లయ్య, పజ్జూరి లింగస్వామి, చిట్యాల ఉపేందర్ తదితరులు పూలమాలలు వేసి శాలువాతో సన్మానించి వీడ్కోలు పలికారు.

## బిడ్డలకు తల్లిపాలే శ్రేష్ఠం

**కొండమల్లేపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** బిడ్డకు తల్లిపాలే ఉత్తమ ఆహారం, తల్లిపాలకు మించిన ఔషదం లేదని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధ అన్నారు. మంగళవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామంలోని బుడ్డోనితండాలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు గంటలోపే తల్లిముర్రుపాలు పట్టించాలని, ముర్రుపాలే బిడ్డకు మొదటి టీకాగా పనిచేస్తాయని అన్నారు. గర్భిణీలు పోషకాహారం ఆకుకూరలు, పండ్లు, గుడ్లు తీసుకోవడంతో పుట్టబోయే బిడ్డ, తల్లి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

# ఇంటిపన్నులు ఆన్‌లైన్‌లో..

## పంచాయతీ ఈ-పోర్టల్‌లో చెల్లించే అవకాశం

### అవగాహన లేక నేరుగా కడుతున్న ప్రజలు

**ప్రభాతవార్త-నల్లగొండ :** పంచాయితీ ఇంటి పన్నులను రెండేళ్ల కిందటే ఆన్‌లైన్‌లో చెల్లించే అవకాశం కల్పించారు. ప్రజలు ఈ-పంచాయితీ పోర్టల్‌లో ఇంటి పన్నులు చెల్లించే సదుపాయం అందుబాటులోకి వచ్చింది. కానీ జిల్లాలోని ఆయా గ్రామల్లో ఆన్‌లైన్ విధానాన్ని ఎంచుకోవడం లేదు. ప్రజలకు సరైన అవగాహన కల్పించకపోవడంతో ఇంకా సాధారణ పద్దతిలోనే వసూలు కొనసాగుతోంది. కొన్ని పంచాయితీల్లో ఒక్కరూ ఈ-పోర్టల్ ద్వారా చెల్లించడం లేదు.

**డిజిటలైజేషన్ భద్రత..**

పంచాయతీ ఈ-పోర్టల్‌లో సిటిజన్ సర్వీసులో వెళ్లి పౌరులు నేరుగా వారి బకాయిలు చెల్లించవచ్చు. ఎప్పుడంటే అప్పుడు వాటిని చూసుకోవచ్చు. ఇంటి యజమానులు పన్నులు డబ్బుల రూపంలో చెల్లించినా పంచాయితీ అధికారులు వెంటనే ఆన్‌లైన్ చేయాల్సిందే. దీంతో చెల్లింపుల్లో పూర్తి పారదర్శకత ఉంటుంది. గతంలో పంచాయితీ అధికారులు డబ్బులు తీసుకుని రసీదు ఇవ్వకపోవడంతో లేదా యజమాని అధికారులు ఇచ్చిన రసీదు పోగొట్టుకోవడం లాంటివి జరిగేవి. ప్రస్తుతం డిజిటలైజేషన్‌తో భద్రత ఏర్పడుతుంది.

**వివిధ రకాల వసూళ్లు కలిపి ఇంటి పన్నుకిందే..**

గ్రామ పంచాయితీలో వివిధ రకాల వసూళ్లను ఇంటిపన్ను కిందే చూపించేవారు. గ్రంథాలయానికి 8శాతం, వీధి దీపాలు, మురుగు కాల్వల నిర్వహణకు 15శాతం, నీటిపై 10-20శాతం చొప్పున సెస్సు విధించి ఈమొత్తాన్ని ఇంటి పన్ను కిందే చూపిస్తారు. అయితే కొన్ని గ్రామాల్లో ఇప్పటికీ ఇంటిపన్నులు వసూలు చేసి రసీదులు ఇవ్వకపోవడం లాంటివి అక్కడక్కడ జరుగుతున్నాయి. ఇలా డబ్బులు పక్కదారి పట్టకుండా ఉండాలంటే ఆన్‌లైన్ విధానం ఎంతో ఉపకరిస్తుంది. స్మార్ట్‌ఫోన్లు అందుబాటులోకి వచ్చిన నేటి రోజుల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తే పంచాయితీ పన్నులు ఆన్‌లైన్ పోర్టల్‌లో చెల్లిస్తారు.



**పాత పద్దతినే..**

చాలామంది ఇంకా పాతపద్దతినే నమ్ముతున్నారు. రసీదుపై పంచాయితీ ముద్ర ఉండాలంటూ పంచాయితీ కార్యాలయానికి వచ్చి ఇంటిపన్నులు వసూలు చెల్లిస్తున్నారు. ఆన్‌లైన్ విధానం పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అధికారులు చెబుతూన్నరు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



**మఠంపల్లి ఆగస్ట్ 1 ప్రభాతవార్త**

ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్బంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శిం చుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యు లు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ధరల పెంపుపై పోరాడుదాం : ఎమ్మెల్యే భగత్

**త్రిపురారం, 1ఆగష్టు, ప్రభాతవార్త :** నిత్యావసర ధరల పెంపుతో పాటు పలు వస్తువులపై కేంద్రం పెంచిన పన్నులను తగ్గించేందుకు అన్నివర్గాల ప్రజలు కలసి పోరాడాలని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. తమ న్యాయమైన డిమాండ్‌ల పరిష్కారంలో చొరవ చూపాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు మంగళవారం ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని తరగతుల ఉద్యోగుల జీతభత్యాలను ఎప్పటికప్పుడు పెంచుతున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం అన్ని సరుకులపై ధరలు పెంచి ఆయా వర్గాల నడ్డివిరుస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాడేందుకు అందరూ కలసిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిపి కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలె సాంబయ్య,



సురేష్, శ్రీను, వెంకన్న, పెంటయ్య, ముత్తమ్మ, తదితరులు ఉన్నారు.

# విశిష్ట శక్తులు కలిగి ఉన్న వస్తువులు అంటూ మోసం చేస్తున్న వ్యక్తులు అరెస్టు



**సూర్యాపేట క్రైం, ప్రభాతవార్త**

రాగి నాణెంకి కొన్ని విశిష్ట శక్తులు కలిగి ఉన్నయంటూ బాధితులకు నమ్మబలికి మోసం చేస్తున్న వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసిన మంగళవారం పట్టణ కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణ కేంద్రంలోని కొత్త వ్యవసాయ మార్కెట్ వద్ద అనుమానస్పదంగా సంచరిస్తున్నట్లు ఇచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు పట్టణ డిజిపి నాగభూషణం ఆదేశానుసారం సిఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో దండు సౌజన్య, ఎస్.కె అజారుద్దీన్ అను ఇద్దరిని అదుపులో తీసుకొని విచారించగా తమ వద్ద గల రాగి నాణెంకు విశిష్ట శక్తులు కలిగి ఉన్నయంటూ పట్టణానికి చెందిన ఒక వ్యక్తికి మాయ మాటలు చెప్పి రూ.10 లక్షలకు మాట్లాడుకొని గతంలో రూ.6,50,000/-లు తీసుకొని మిగిత డబ్బులు కోసం వచ్చామని తెలిపారు. వారి వద్ద నుండి రాగి నాణెం, ఒక సూది దారం, ఒక కత్తెర, రూ.50,000/-లు నగదును స్వాధీనం చేసుకొని అరెస్టు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

# మహిళలపై జరుగుతున్న అకృత్యాలను ఆపాలి

**హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 1 ప్రభాతవార్త :** మహిళలపై జరుగుతున్న అకృత్యాలను ఆపాలని కాకతీయ హైస్కూల్ కరస్పాండెంట్ కాకి శ్రీధర్ కోరారు. మంగళ వారం మణిపూర్‌లో కొనసాగుతున్న విధ్వంసకాండకు శాంతి కోరుతూ స్థానిక కాకతీయ హైస్కూల్ విద్యార్థులు పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీధర్ మాట్లాడుతూ భారతదేశం లౌకిక దేశం అని, ఎన్నో సంస్కృతులు, భాషలతో భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశంగా అభివృద్ధి చెందిందని, ఇటువంటిసమయంలో మణిపూర్‌లో రెండు తెగల మధ్య ఆధిపత్యం కోసం జరుగుతున్న విధ్వంస చర్యలు ఆపాలని కోరారు. మనం అందరం భారతమాత ఒడిలో నివసించే బిడ్డలమని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# నిరుపేదలకు సిఎం కెసిఆర్ ఆపద్బాంధవుడు : ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**దేవరకొండ, 1ఆగష్టు, ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సిఎం కెసిఆర్ ఆపద్బాంధవుడని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ నియోజకవర్గంలోని 133మందికి రూ.36.66లక్షల సిఎం సహాయనిధి నుంచి మంజూరుఅయిన చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆపద సమయంలో వైద్యఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబాలకు సిఎం కెసిఆర్ అందజేస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిఎం సహాయనిధి ద్వారా వేలాదిమంది నిరుపేదల ప్రాణాలు నిలబడ్డాయని, ప్రమాదవశాత్తు గాయపడిన వారు కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందేందుకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తోందన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తుందని అన్నారు. పార్టీలకు అతీతంగా సిఎం సహాయ నిధిని అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాధవరం సునీతజనార్ధన్ రావు, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, వైస్ చైర్మన్ రహత్ అలీ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, గోసుల అనంతగిరి, అర్వపల్లి నర్సింహ, పొన్నబోయిన సైదులు, ముడవత్ జయప్రకాష్ నారాయణ, బొడ్డుపల్లి కృష్ణ, కుంభం శ్రీశైలంగౌడ్, ముత్యాల రవి, రమావత్ చందు, కుంభం నరేష్, బాదేపల్లి నిరంజన్, పేర్వాల వెంకటయ్య, లక్ష్మణ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# జంగయ్య మృతి బాధాకరం : కంకణాల వెంకట్‌రెడ్డి

**చింతపల్లి, 1ఆగష్టు, ప్రభాతవార్త:** చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామ పరిధిలోని సమైక్య నగర్ కాలనీవాసి కోన్‌రెడ్డి జంగయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం జంగయ్య మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ,10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు దెంది వెంకట్‌రెడ్డి, ఆలంపల్లి వెంకటయ్య, నక్కమోని పరమేష్, కేతావత్ జగన్‌నాయక్, ఆలంపల్లి శ్రీను, నక్కమోని శ్రీను, అనంతుల చిన్నమల్లేష్, అనంతుల పెద్దమల్లేష్, అనంతుల పెద్ద జంగయ్య, కూన మహేందర్, అనంతుల వెంకటయ్య, చాట జంగయ్య, నక్కమోని సత్తారి, అనంతుల దుర్గయ్య, అనంతుల వెంకటయ్య, తదితరులు ఉన్నారు.



## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలివ్వాలని.. ఆర్డీఓ కార్యాలయం ఎదుట చెవిలో పూలతో నిరసన

మిర్యాలగూడ క్రైం, ఆగస్టు 1 ప్రభాతవార్త

జర్నలిస్టులకు ఇచ్చిన హామీ ప్రకారం ఇళ్ల స్థలాలు కేటాయించి పట్టాలు వెంటనే ఇవ్వాలని కోరుతూ మిర్యాలగూడ జర్నలిస్టులు మంగళవారం చెవిలో పువ్వులతో వినూత్న నిరసన తెలిపారు. ఆర్డీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాకు సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ, బిజెపి, టిడిపి, బిఎస్పీ, ఎఐఎస్పి ఇతర ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపి మాట్లాడుతూ కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూములు కాపాడాలని, అధికారులు పాలకుల నిర్లక్ష్యం విడనాడి అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని నినాదాలు చేశారు. అధికార పార్టీ నాయకుల దౌర్జన్యాలను అరికట్టాలని, ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించి పట్టాలు మంజూరు చేయాలని కోరారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో డిఎఓ రాధకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మున్సిపల్‌ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), సాధినేని శ్రీనివాస్‌రావు, నూకల వేణుగోపాల్‌రెడ్డి, బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జె.రాజు, బంటు వెంకటేశ్వర్లు, భాణావత్ రతన్‌సింగ్‌నాయక్, సిద్ధూనాయక్, అంజయ్య, వరగాని రాము, తమ్మడబోయిన అర్జున్, వడ్డెబోయిన శ్రీనివాస్, మచ్చ సైదులు, కాశయ్యతో పాటు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఖాజాహమీదొద్దీన్, ఎండి అస్లాం, అయూబ్, వెంకన్న, మహేష్, నరేందర్‌రెడ్డి, నాజిమొద్దీన్, మంద సైదులు, వంశీ, భాస్కర్, మనోజ్,



నాగాచారి, జె.లక్ష్మణ్‌యాదవ్, రాంప్రసాద్, రమేష్, జయరాజు, అరుణ్, నాగరాజు, వేణుగోపాల్‌రెడ్డి, నాగేందర్, రమేష్‌నాయక్, రామకృష్ణ, ఉమర్, నాగేందర్, హరీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 15లోగా పట్టాలు అందజేయాలి: మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

నిత్యం సామాజిక బాధ్యతగా ప్రజాసేవలో ఉండే జర్నలిస్టుల పట్ల అధికారులు పాలకులు నిర్లక్ష్యం వీడి ఆగస్టు 15లోగా ఇళ్ల స్థలాల పట్టాలు అందజేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో కొంతమంది జర్నలిస్టులకు ఎలాంటి వివాదాలు లేని ఇంటి స్థలాలు కేటాయించానని, అదే మాదిరిగా ప్రస్తుతం జర్నలిస్టులకు వివాదాలు లేని ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అధికారుల హామీ మేరకు జర్నలిస్టులు ప్రభుత్వ భూమి గుర్తించి 10లక్షలు ఖర్చు చేసి భూమిని చదును చేసుకుంటే అధికార పార్టీ నాయకులు ఇప్పుడు అడ్డుపడడం సరైంది కాదన్నారు.

## యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో బిఎల్ఆర్ కిట్ల అందజేత

మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త

ములుగు జిల్లాలో గత పది రోజుల నుండి అకాల వర్షాలు కురుస్తుండడంతో నియోజకవర్గంలో పలు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క అక్కడి వెళ్లి నిత్యావసర సరుకులను ప్రజల అవసరాల మేరకు అందజేస్తున్నట్లు మిర్యాలగూడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతక్క ములుగు నియోజకవర్గంలోని వరదల్లో కొట్టుకపోయిన ప్రజలను ఆదుకోవాలని బిఎల్ఆర్‌ను కోరగా వెంటనే స్పందించిన బిఎల్ఆర్ ఒక కిట్టులో 10కిలోల



బియ్యంతో పాటు పది రకాల సరుకులను ఏర్పాటు చేసి మొత్తం 45 కిట్ల నిత్యావసర సరుకులను హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌లో సంబంధితులకు అందజేయడం జరిగిందన్నారు. ఆయన వెంట యువజన కాంగ్రెస్ నాయకులు ఫర్వేజ్‌ఖాన్, ఇమ్రాన్, సతీష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల అభివృద్ధే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యం: గుడిపాటి కోటయ్యయాదవ్

నందిపాడు(మిర్యాలగూడరూరల్), ఆగస్టు 1 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థుల అభివృద్ధి కోసం కస్తూరిఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందని ఆ ఫౌండేషన్ సభ్యులు గుడిపాటి కోటయ్యయాదవ్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని యుపిఎస్ గాంధీపార్క్, ఎంపిపిఎస్ నందిపాడ్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 350మంది విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, బ్యాగులను కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ సహకారంతో అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ



పాఠశాలలను బలోపేతం చేసేందుకు ఫౌండేషన్ ఎంతో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అంగోతు కురువానాయక్, కృష్ణవేణి, ఫౌండేషన్ సభ్యులు నవీన్‌రెడ్డి, సిద్ధు, ఉపాధ్యాయులు నాగేందర్, సురేందర్, వాణిశ్రీ, రాంరెడ్డి, కిరణ్, రాజ్యలక్ష్మి, హరీష్‌చంద్ర, సేవ్యానాయక్, యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

## కార్మికుల డిమాండ్‌లను పరిష్కరించాలి

గుండాల, ప్రభాతవార్త :

గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీవో కార్యాలయం ముందు 27వ రోజు సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా యామగాని గోపాలం మాట్లాడుతూ .. గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌ల సాధన కోసం జరుగుతున్న 27వ రోజు సమ్మె కొనసాగిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను వెట్టి చాకిరి చేయిస్తూ కనీస వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు కూడా పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఇటికాల పరుశురాములు, నరసింహాచారి, గిరిబాబు, శ్రీను, లవకుమార్, ప్రశాంత్, మల్లేశ, ప్రభాకర్, యాదయ్య, నరసరయ్య, అంజయ్య, భాగ్యమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు అమృతం

రాజాపేట ప్రభాతవార్త:

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం రాజాపేట మండల కేంద్రంలో మండల స్థాయిలో కిశోర బాలికలతో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం కిశోర బాలికలకు తల్లులకు సమావేశం ఏర్పాటు చేసిన ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణ మాట్లాడుతూ.. తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లిపాలలో ఉండే పోషక విలువల గురించి అవగాహన కల్పించారు. పిల్లలకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, పోత పాలు పట్టకూడదని, తల్లిపాలు అమృతంతో సమానమి చెప్పారు. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ, శ్రీశైలం ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తలు, రాజాపేట సెక్టార్ అంగన్వాడీ టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లులు, బాలికలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన బీర్ల ఫౌండేషన్



ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన కమ్మంపాటి చంద్రయ్య అనారోగ్యంతో సోమవారం సాయంత్రం మృతి చెందగా విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మృతుని స్వగృహంలో భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సహకారంతో రూ. 5వేలను మృతుని కుమార్తె చేతులకు అందించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, వార్డు సభ్యులు ఎలిమినేటి మురళి, లోడి నాగమ్మ, వరికుప్పల శేఖర్, గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్, పాక్స్ డైరెక్టర్ నోముల వెంకటరెడ్డి, నాయకులు జన్నాయికోడె యుగేందర్, పైళ్ల దామోదర్ రెడ్డి, రంగ స్వామి, చెరుకు శ్రీనివాస్ పాశం అనంతరెడ్డి, యెలగందుల సైదులు, శ్రీనివాస్, ఎలగందుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త



## ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

మిర్యాలగూడ క్రైం, ఆగస్టు 1 ప్రభాతవార్త



ట్రాఫిక్ ఎస్ఐగా బండి మోహన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. షీటీమ్ ఎస్ఐగా పనిచేసిన మోహన్ ట్రాఫిక్ ఎస్ఐగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఉన్నతాధికారుల సూచనల ఆదేశాల మేరకు పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తనవంతు చర్యలు తీసుకుంటానని తెలిపారు. దుకాణాల నిర్వాహకులు, ఫుట్‌పాత్, చిరు వ్యాపారులతో పాటు ఆటో వాహనాలు పోలీస్ వారి సూచనలు పాటించి ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా సహకరించాలన్నారు. మద్యం సేవిహించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ ఖచ్చితంగా పాటించి సహకరించాలన్నారు.

## అధిక ఫీజులు నియంత్రించాలి

మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త



ప్రైవేట్ కార్పోరేట్ కళాశాలు సిండికేట్‌గా ఏర్పడి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆర్డీఓ స్పందించి ఫీజుల వసూళ్లను నియంత్రించాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ సైదులు అన్నారు. రాష్ట్ర కమిటి ఆదేశాల మేరకు మంగళవారం ఆర్డీఓ కార్యాలయ అధికారి రాధకు వినతిపత్రాన్ని అందజేశారు. అధిక ఫీజులు కట్టడి చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిసెల్ రాష్ట్ర అధికారప్రతినిధి నూకపంగ కాశయ్య, సాంకేతిక విభాగం పార్లమెంట్ అధ్యక్షులు రావిరాల నాగేందర్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రాకేష్, చరణ్, రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వంలో ఆర్టీసిని విలీనం చేసినందుకు కృతజ్ఞతగా మంగళవారం మిర్యాలగూడ ఆర్టీసి ఉద్యోగులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), రామావతారం, ఎస్‌కె ఎక్బాల్, యూసుఫ్, గోపయ్య, భాగ్యరాజు, భీమ్లా, గోవిందరెడ్డి, వెంకన్న, జగదీష్, రాంబాబు, రామారావు, మోహన్‌రావు, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మఠంపల్లి ఆగస్ట్ 1 ప్రభాతవార్త

మండలంలోని క్రిష్ణ తండాకు చెందిన వీడో కలు కొండావారి అనారోగ్యంతో ఆకస్మికంగా మంగళవారం మృతి చెందాడు. మృతునికి ముగ్గురు కుమార్తెలు. విషయం తెలుసుకున్న ఆచార్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు తంగెళ్లపల్లి విద్యా సాగర్ మృతుని కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గవ్యాప్తంగా పేద కుటుంబాలకు చెందిన విశ్వ బ్రాహ్మణులకు, ఇతర కులాల పేదలకు ఆచార్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక మందికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని, మనం ఇచ్చే చిన్న ఆర్థిక సహాయం ద్వారా వారికి కొంత ఓదార్పు కలిగిస్తుందనే నమ్మకంతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట విశ్వబ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం అధ్యక్షులు ఉద్దోజు సూర్యనారాయణ ఉన్నారు.

# ఆర్టిసి కార్మికుల జీవితాలలో వెలుగులు నింపిన సిఎం కెసిఆర్..

**సూర్యాపేట, జనవరి 01,ప్రభాతవార్త :**

టిఎస్ ఆర్టిసి ని ప్రభుత్వంలో విలీనం చేస్తూ సోమవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో సిఎం కెసిఆర్ ప్రకటించడం పట్ల సూర్యాపేట ఆర్టిసి టిఎమ్ యు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆర్టిసి డిపో గేట్ వద్ద సిఎం కెసిఆర్,సూర్యాపేట శాసనసభ్యులు మంత్రి జగదీష్ రెడ్డి చిత్రపటాలకు డిఎం సురేందర్, టిఎంయు నాయకులు,ఉద్యోగులు పాలాభిషేకం చేశారు.టపాసులు కాల్చి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో డిఎం సురేందర్,టిఎంయు హైదరాబాదు జోన్ జాయింట్ సెక్రటరీ సుంకరి శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఆర్టిసి కార్మికుల జీవితాలలో సిఎం కెసిఆర్ వెలుగులు నింపారని అన్నారు. గతంలో ఆర్టిసి కార్మికులు చేసిన సమ్మె ను ప్రభుత్వం గుర్తించిందని అన్నారు. పలుమార్లు టిఎంయు రాష్ట్ర అధ్యక్షులు థామస్ రెడ్డి నాయకత్వంలో సిఎం కెసిఆర్ ను ఆర్టిసి నాయకులు కలిసి పిఆర్సి మరియు సమస్యలపై విన్నవించుకున్నట్లు తెలిపారు. ఆర్టిసి విలీనంలో ముఖ్య పాత్ర పోషించిన మంత్రులు కెటిఆర్, హరీష్ రావు, సూర్యాపేట శాసనసభ్యులు, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు. సూర్యాపేట క్యాంప్ కార్యాలయం నందు పలుమార్లు మంత్రి జగదీష్ రెడ్డిని కలిసి తమ సమస్యలు తెలుయజేశామని, ఇటీవల బెల్లి నరసయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా మంత్రి జగదీష్ రెడ్డి కి సమస్యలపై వినతిపత్రం ఇచ్చినప్పుడు త్వరలోనే ,శుభవార్త వింటారని మంత్రి అన్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎంయు నాయకులు బెల్లి నరసయ్య, రేసు శ్రీనివాస్ గౌడ్, ఎం. లచ్చయ్య, చెరకు వెంకటయ్య, బొజ్జ సైదులు, భాస్కర్, ఏకాంబరం, ఐఎస్ కుమార్, చెలకపల్లి వెంకన్న, డిఎస్ రావు,రజిత, సావిత్రి, బేగం తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పదంలో సూర్యాపేట..

**సూర్యాపేట, జనవరి 01,ప్రభాతవార్త:.**

ప్రతిపక్షాలు విమర్శలు చేయడానికి వీలు లేని విధంగా జిల్లాలో పరిపాలన సాగుతుందని జెడ్పి వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణ అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. సూర్యాపేట జిల్లా పరిషత్ మూడవ స్థాయి సంఘం సమావేశం జిల్లా పరిషత్ కార్యాలయం నందు జెడ్పి వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణ అధ్యక్షతన వ్యవసాయం పై నిర్వహించారు. ఈ సందర్భంగా గోపగాని వెంకట నారాయణ మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై ద్రుష్టి పెట్టాలని అన్నారు. వాణిజ్య పంటలలో ఆయిల్ ఫామ్ కు మంచి మార్కెటింగ్ సౌకర్యం వుందని, రైతులకు లాభసాటిగా వుంటుందని ఆయన అన్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన అన్నారు. మంత్రి జగదీష్ రెడ్డి సారధ్యంలో సూర్యాపేట జిల్లా అభివృద్ధి పదంలో పయనిస్తుందని ఆయన అన్నారు. కాళేశ్వరం జలాలతో పంటలు సమృద్ధిగా పండి రైతులు సంతోషంగా వున్నారని అన్నారు. జిల్లాలో గనుల ద్వారా 180 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని, అలాగే మినరల్ ఫండ్ ద్వారా 43 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు. రైతులు మత్స్య సంపద యోజన పథకం ద్వారా వ్యవసాయ భూమిలో చేపలు చెరువులు తవ్వడానికి ఎస్ సి, ఎస్టీ, మహిళ ల కు 60% సబ్సిడీ పై రుణం లభిస్తుందని మత్స్య శాఖ అధికారి తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా జరుగుతున్న పనులలో వేగం పెంచాలని జెడ్పిటిసి లు కోరారు. వ్యవసాయ మార్కెట్ గిడ్డంగులలో రైతులు ధాన్యం నిలువ చేసినప్పుడు రెండు లక్షల రూపాయలకు ఆరు నెలల వరకు వడ్డీ లేని రుణం పొందవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో సురేష్, జెడ్పిటిసి లు, అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాలు రావద్దు అనడం అప్రజాస్వామికం

**మోతె, ఆగస్టు 1, ప్రభాతవార్త:**

విద్యా సంస్థలోకి విద్యార్థి సంఘాలు, మీడియాను రావద్దని విద్యాశాఖ కమిషనర్ దేవసేన డీఈఓలకు ఉత్తర్వులు జారీ చేయడం సరికాదని, ఉత్తర్వులు వెనక్కి తీసుకోకుండే ఆందోళనలు చేపడతామని ఎన్ఎస్యుఐ కోదాడ నియోజకవర్గ అద్యక్షులు గుండాల నవీన్‌యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని ఉర్లుగొండ గ్రామంలో ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యను అందించే బాధ్యత నుండి పాలకులు, వైదొలిగే కుట్రలో బాగంగానే ప్రభుత్వ విద్యా సంస్థలను, నిర్వీర్యం పరుస్తున్నారని అన్నారు. విద్యార్థి సంఘాలు ఉంటే అది సాధ్యం కాదని భావించినట్లు విద్యాశాఖ అధికారులు ఇలాంటి ఆర్డర్లను తీసుకొచ్చి పేద విద్యార్థులకు తీరని నష్టం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలో ఉపాద్యాయ ఆధ్యాపక పోస్టులతో పాటు మౌళిక సదుపాయాలను కల్పించాలని, విద్యార్థి సంఘాలు అనేక సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నప్పటికీ పట్టించుకొని ప్రభుత్వం విద్యార్థులను విద్యార్థి సంఘాలకు దూరం చేసే కుట్రలో భాగమని



ప్రశ్నించారు. విద్యారంగాన్ని కార్పొరేట్ చేతుల్లో పెట్టడానికేనని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థి సంఘాలు, విద్యాసంస్థలు, మీడియానే క్రీయాశీలకంగా పనిచేసిందని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం గుర్తుచేసుకోవాలని ఎద్దేవా చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వం విద్యా సంస్థలను నడపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ నాయకులు మామిడి శేఖర్, బొల్లికొండ యుగందర్, శ్రవణ్, అరవపల్లి శెఖర్, మధు పాల్గొన్నారు.

# కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్యాపేట రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త**

టిఎస్ ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేస్తూ సోమవారం జరిగిన కేబినెట్ సమావేశంలో సీఎం కెసిఆర్ ప్రకటించడం పట్ల సూర్యాపేట ఆర్‌టిసి టిఎంయు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం డిపో గేటు ముందు సీఎం కెసిఆర్, మంత్రి జగదీష్‌రెడ్డి చిత్రపటాలకు డిఎం సురేందర్, టిఎంయు నాయకులు, ఉదో ్యగులు పాలాభిషేకం చేశారు. టపాసులు కాల్చి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డిఎం సురేందర్, టిఎంయు హై ద్రాబాద్ జోన్ జాయింట్ సెక్రటరీ సుంకరి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆర్‌టిసి కార్మికుల జీవితాలలో వెలుగులు నింపారన్నారు. గతంలో ఆర్‌టిసి కార్మికులు చేసిన సమ్మెను ప్రభుత్వం గుర్తించిందన్నారు. పలుమార్లు టిఎంయు రాష్ట్ర అధ్యక్షుడు థామస్‌రెడ్డి నాయకత్వంలో సీఎం కెసిఆర్‌ను, ఆర్‌టిసి నాయకులనరు కలిసి పిఆర్‌సి, ఆర్టీసి విలీనంలో ముఖ్య పాత్ర పోషించిన మంత్రులు కెటిఆర్, హరీష్‌రావు, జగదీష్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి జగదీష్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి తమ సమస్యలు తెలియజేశామని, ఇటీవల బెల్లి నరసయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా మంత్రికి సమస్యలపై వినతిపత్రం అందజేసినప్పుడు త్వరలోనే శుభవార్త వింటారని వారు తెలిపారన్నారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎంయు నాయకులు బెల్లి నరసయ్య, రేసు శ్రీనివాస్‌గౌడ్, ఎం. లచ్చయ్య, చెరకు వెంకటయ్య, బొజ్జ సైదులు, భాస్కర్, ఏకాంబరం, ఐఎస్‌కుమార్, చెలకపల్లి వెంకన్న, డిఎస్‌రావు, రజిత, సావిత్రి, బేగం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**గుండాల ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడానికి విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించడానికి పుస్తకాలను పంపిణీ చేశారు. తెలుగు, ఆంగ్లం, గణితం వర్క్‌బుక్స్‌ను, విద్యార్థుల్లో బలవర్ధకమైన పోషక విలువలతో కూడిన రాగి జావా, బెల్లాన్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్లు ఆండెం శ్రీనివాసరెడ్డి, ఆండెం మాధవరెడ్డి, ఉపాధ్యాయులు పురుగుల రాములు, వంశి మోహనన, సిఆర్‌పిలు దేవనబోయిన లింగయ్య, బసవలింగం, తాండ్ర శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త



# వైద్య పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి

**మోతె, ఆగస్టు 1, ప్రభాతవార్త:**



తెలంగాణ భవన ఇతర నిర్మాణ రంగ కార్మికులకు సంక్షేమ మండలి ఆధ్వర్యంలో రిజిస్టర్ చేయబడిన నిర్మాణ రంగ కార్మికులకు సీఎస్‌సీ ఆధ్వర్యంలో చేపట్టిన సంపూర్ణ ఆరోగ్య పరీక్షలను భవన కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రమేష్ అన్నారు. మంగళవారం మండల పరిదిలోని తుమ్మలపల్లి గ్రామంలో రిజిస్టర్ చేయబడిన భవన కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్మికులకు 52 రకాల ఉచిత ఆరోగ్య పరీక్షలు రక్తపోటు, షుగర్, చెవి వినికిడి, కంటి చూపు, ఊపిరితిత్తుల పనితీరు, ఈసీజీ గుండె పరీక్షలు, చేయబడునని సీఎస్‌సీ జిల్లా కోఆర్డినేటర్ శ్రావణ్ తెలిపారు. పరీక్షలు చేయించుకోవడం వల్ల వ్యాధులు ముందుగానే కనిపెట్టవచ్చని, చికిత్సల కోసం సులభంగా ఆసుపత్రిలో చేరవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్, క్యాంపు కోఆర్డినేటర్ నసీర్‌ఖాన్, మండల భవన నిర్మాణ కమిటీ గౌరవ అద్యక్షులు నార్ల రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోషక విలువలతో కూడిన ఆహారమే రాగిజావ

**ఆలేరు, ఆగస్టు 1, ప్రభాతవార్త:**



పోషక విలువలతో కూడిన ఆహారమే రాగిజావ అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆలేరు ప్రధానోపాధ్యాయులు సూరేపల్లి నారాయణ అన్నారు. ఆలేరులో మంగళవారం రాగిజావ పంపినీ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు అల్పాహార సమయంలో రాగిజావ అందించడం ఆరోగ్యానికి చాలా మంచిదని, ఎన్నో పోషక విలువలు ఈ రాగిజావలో ఉన్నాయని, రక్తహీనత తగ్గిచడంలో ఈ రాగిజావ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. బెల్లం ద్వారా శరీరానికి ఇనుము అందుతుందని, రాగులు పీచు పదార్థమని ఈ మూడింటి కలయిక ఐన రాగిజావ సేవించడం విద్యార్థులకు ఎంతో ఉపయోగమైనవి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీసీ అదికారి దూడల వెంకటేష్, శ్యాంసుందరి, కోటగిరి శేఖర్, హరనాథ్‌రెడ్డి, మంద సోమరాజు, మురళి, కాజా అలీ, నవీన్, సాంబశివ, వేణు, విజయలక్ష్మి, మేరీ స్వరూపరాణి, కవిత, మీరా, దుర్గమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు పిల్లలకు ఎంతో ఆరోగ్యమైనవి

**ఆలేరు, ఆగస్టు 1, ప్రభాతవార్త:**

తల్లిపాలు పిల్లలకు ఎంతో ఆరోగ్యకమైనవని సీడీపీఓ చంద్రకళ అన్నారు. మంగళవారం స్థానిక పట్టణ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా వైద్య ఆరోగ్య శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ స్థానిక బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన వెంటనే ముర్రి పాలు ఇవ్వాలని, ఆరు నెలల వరకు తల్లిపాలు ఎంతో శ్రేష్ఠకరమని అన్నారు. ఆరె నెలల తర్వాత అనుబంధ ఆహారాలు మొదలుపెట్టి తల్లిపాలు కూడా కొనసాగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరియా, సూపర్‌వైజర్ ఉమారాణి, అండాలు, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రి ముందు ప్రగతిశీల యువజన సంఘం ధర్నా

## -సమస్యల నిలయంగా మోటకొండూర్ ప్రభుత్వ ఆసుపత్రి

మోటకొండూర్ ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఉండాల్సిన కనీస వైద్య సదుపాయాలు లేకుండా నడుస్తుందని ప్రగతి శీల యువజన సంఘం యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. ప్రగతి శీల యువజన సంఘం పివైఎల్ ఆధ్వర్యంలో ప్రభుత్వాస్పత్రుల పరిస్థితిపై సర్వే నిర్వహనలో భాగంగా స్థానిక మోటకొండూర్ ప్రభుత్వ ఆసుపత్రిని సర్వే చేసి పలురకాల సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బేజాడి కుమార్ మాట్లాడుతూ.. సిజనల్ వ్యాధుల నివారణకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 24 గంటల వైద్య సదుపాయం అని పైకి చెప్తున్నారే తప్ప రాత్రి సమయాల్లో అసలు డాక్టర్లే ఉండడం లేదని, కేవలం నర్సులతోనే రాత్రి పూట హాస్పిటల్ నడుస్తుందని, అలాగే సరైన సిబ్బంది, సదుపాయాలు లేవనీ, లాబ్స్ పరిస్థితి దారుణంగా ఉందని అన్నారు. కేవలం 17 రకాల పరీక్షలు మాత్రమే స్థానికంగా చేస్తున్నారని, హాస్పిటల్‌లో కనీసం ఒక్క అటెండర్ కూడా లేదనీ, హాస్పిటల్‌లో స్థానికంగా రోగులకు త్రాగునీరు కూడా లేదనీ, బయట నుండి కాన్స్ ద్వారా తెచ్చి ఇస్తున్నారనీ అన్నారు. ప్రజలకు ముఖ్యంగా కావాల్సింది ఉచిత వైద్యమని, అలాంటి అత్యవసరమైన విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని, మండలం ఏర్పడి 6 సంవత్సరాలు గడుస్తున్నా కావాల్సిన సదుపాయాలను కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. తక్షణమే ఆసుపత్రికి అంబులెన్స్‌ని కేటాయించి, స్కానింగ్, ఎక్స్‌రే, సదుపాయాలను, అన్ని రకాల టెస్టులు ఇక్కడే చేసే విధంగా కావాల్సిన పరికరాలను సిబ్బందిని నియమించాలని, రాత్రి సమయాల్లో కూడా డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్షులు సాధుల శ్రీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ, ఆర్.ఉదయ్, ఆకుల కృష్ణ, పాకాల నరేష్, పొనగానీ అరుణ్, చింతపండు ప్రసాద్, నిడిగొండ బాల్‌రాజ్, గోధుమ కుంట బాబు, కార్తీక, దీపశ్రీ తదితరుల ఉపాల్గొన్నారు.



# విద్యాసంఘాలు,మీడియా అంటే రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకంత భయం

మోత్కూరు, ప్రభాతవార్త :

విద్యార్థి సమస్యలపై నిరంతరం శ్రమిస్తున్న విద్యార్థి సంఘాలను, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉన్న మీడియాను అనుమతి లేనిదే విద్యాసంస్థలు లోనికి ప్రవేశించవద్దని రాష్ట్ర ప్రభుత్వం కొత్త నిబంధనను పెట్టడం ఎంతవరకు సమంజసమని, మీడియా అంటే ఎందుకంత రాష్ట్ర ప్రభుత్వానికి భయం అని భారత జాతీయ విద్యార్థి సంఘం (ఎన్ఎస్‌యూఐ) మండ లనాయకులు నిమ్మల శ్రీనివాస్‌యాదవ్ ప్రశ్నించారు. మంగళవారం బాబు జగ్జివన్ రామ్ చౌరస్తా వద్ద ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ .. విద్యా సంస్థలలో అవకతవకలకు విద్యార్థి సంఘాల మీడియా ద్వారా వెలుగులోకి వస్తాయని, ప్రభుత్వానికి మచ్చ ఏర్పడుతుందనే కుట్రలో భాగంగా ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా జీవో విడుదల



చేసిందన్నారు. భారతదేశంలోనే ఎక్కడ ఇలాంటి విడ్డూరమైన జీవో లేదని మండిపడ్డారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికై ఇప్పటికైనా అనుమతించాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నాయకులు, సోషల్ మీడియా కో.ఆర్డినేటర్ బందెల రవి, కూరెళ్ల సామేల్, మంద్ర మహేష్, కిట్టు రాహూల్, పరమేష్, పల్లెపంగా నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

## వంటా వార్పుతో నిరసన వ్యక్తం చేసిన జీపీ కార్మికులు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంల ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెలో భాగంగా మంగళవారం వంటావర్పుతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికుల మండల అధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనరసింహ మాట్లాడుతూ.. తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చేంతవరకు సమ్మె కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం గౌడ్, కోశాధికారి కృష్ణ, ప్రచార కార్యదర్శి శేఖర్, కార్యవర్గ సభ్యులు పలుగుల ప్రశాంతి, బాలాజీ, మల్లేశం, సురేష్, చంద్రయ్య, వెంకులు, బిక్షపతి, అనిత, సుగుణమ్మ, మంజుల, సుశీల, లక్ష్మి, ఎల్లమ్మ, కరుణాకర్, లక్ష్మిరాజయ్య, కనకయ్య, ఆశీర్వాదం, మల్లమ్మ, ఎల్లయ్య, గణేష్, బుచ్చా నాయక్, బుచ్చు యాదమ్మ, పోచమ్మ, లక్ష్మి, మంగ, నరసింహులు, లక్ష్మయ్య, కనకయ్య, నరసింహులు, పెద్దలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్‌లు పోగొట్టుకున్న బాధితులకు తిరిగి ఫోన్‌లను అప్పగించిన ఎస్సై

వలిగొండ, ప్రభాతవార్త :



వలిగొండ మండలంలోని టేకుల సోమారం గ్రామంలో నాలుగు నెలల క్రితం గ్రామప ంచాయతీ ఆవరణంలో వైద్య శిభిరం కార్యక్రమంలో వార్డు సభ్యులు దీప-పరమేష్ పాల్గొని అక్కడ ఫోన్‌లు పోగొట్టుకున్నారు. వెంటనే స్థానిక పోలీసులను సంప్రదించగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేశారు. పోగొట్టుకున్న ఫోన్‌ను గుర్తించి బాధితుడు చేగూరి పరమేష్‌కు స్థానిక ఎస్సై పెండ్యాల ప్రభాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సైకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్టీసీని ప్రభుత్వ పరంగా చేయడం చారిత్రాత్మక నిర్ణయం

మోత్కూరు, ప్రభాతవార్త :

ఎన్నో సంవత్సరాల నుండి చాలీ చాలని బతుకు వెళ్ళ దీసుకుంటూ అధిక శ్రమకు ఓర్చి ఎంతోమంది ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చుకుంటూ అత్తెసరు బ్రతుకు బండి నడిపిస్తున్న ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఆర్‌టీసీని ప్రభుత్వ సంస్థగా గుర్తించి సుమారు 43 వేల మంది జీవితాల్లో వెలుగులు నింపడం హర్షించదగ్గ విషయమని మంత్రి అనిల్‌కుమార్ అన్నారు. ఇప్పటి వరకు ఎన్నో ప్రభుత్వాలు వచ్చిపోయినా కానీ కనీసం వారిని పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందని, కానీ కేసిఆర్ లాంటి నాయకుడు వల్లనే వారికి న్యాయం జరిగిందని, కేసిఆర్ ప్రజల నాయకుడని కొనియాడారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి టికాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు, నట్టల నివారణ మందులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం, దత్తాయపల్లి గ్రామంలో గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పశు వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలో అన్ని గ్రామాల్లో ఈనెల 1 నుండి 30వ తేదీ వరకు పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధీ టీకాలు, నట్టల నివారణ మందులను పంపిణీ చేయనున్నట్లు, అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టీకాల వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు డాక్టర్ జనార్ధన్, డాక్టర్ శ్రీనివాసరావు, పశు వైద్య సిబ్బంది ఎన్.శేఖర్, వి.శేఖర్, ఎన్.రాఘవేందర్, ఎండి.శంషుద్దీన్, గోపాలమిత్రలు హర్ష, మహేష్, కర్ణాకర్, పశుమిత్రలు కావ్య, శ్రీలత, లలిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## న్యాయవాది, ఐలు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి.ఇస్మాయిల్ గుండెపోటుతో మృతి

భువనగిరి ప్రభాతవార్త:



భువనగిరి పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది, ఐలు రాష్ట్ర సహాయకార్యదర్శి, సిపిఎం నా యకులు ఎండి.ఇస్మాయిల్ మంగ గుండెపోటుతో మరణించారు. మృతదేహానికి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శి ఎండి.జాంగిర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇస్మాయిల్ ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శిగా విద్యార్థి రంగంలో అనేక పోరాటాలు చేశారని, న్యాయవాది వృతి కొనసాగిస్తూ బార్ ప్రెసిడెంట్‌గా కూడా సేవలు అందించారన్నారు. ప్రస్తుతం ఐలు రాష్ట్ర సహాయ కార్యదర్శి కొనసాగుతున్నరని, వారి అకాల మరణం పార్టీకి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టు పల్లీ అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ నాయకులు గద్దె నరసింహ, గంధమల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, కొలుపుల వివేకా, సంగు నరేందర్, వనం రాజు, చింతల శివ, ఈర్లపల్లి రాహుల్, ముత్యాలు, దండు పద్మారావు, దండు యాదగిరి తదితరులు నివాళులర్పించారు.

## కాచం కృష్ణమూర్తి 17వ వర్ధంతి సందర్భంగా ఘననివాళి

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

మండలంలోని కూరెళ్ల గ్రామంలో కాచం కృష్ణమూర్తి 17వ వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట దళ కమాండర్‌గా పని చేసారని, మోత్కూర్ ప్రాంతంలో రజాకారుల వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి పోరాటంలో, మోత్కూర్ గడ్డం అమీను నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన కృష్ణమూర్తికి చివరి దశకు రాష్ట్రపతి కూడా సన్మానం చేశారు. ఆయన మరణించే వరకు భారత కమ్యూనిస్టు మార్క్ లిస్ట్ పార్టీలో నిరంతంగా పనిచేసిన వ్యక్తి అని, ఆయన ఆశయాలతో స్ఫూర్తితో ఆత్మకూరు మండలంలో స్థానిక సమస్యలతో పోరాడుతామని కూడా అన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య, భాషబోయిన రాములు, వనం అంజయ్య, బాసబోయిన పెద్ద బుగ్గయ్య, బండ రేసు యాదిరెడ్డి, బండ మహేష్, మరిపెల్లి రమేష్, గడ్డం పోచయ్య, ప్రణయ్, శీను, చెరుకు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రీషుని సేవలో భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



టీ.వినయ్‌కృష్ణారెడ్డి ఐఏఎస్ యాదాద్రి భువనగిరి జిల్లాకు నూతనంగా కలెక్టర్ బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో ముందుగా యాదగిరిగుట్టపై వేంచేసి ఉన్న యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. కలెక్టర్‌కు దేవస్థాన అధికారులు, అర్చకస్వాములు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేకపూజలు న్విహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

# కార్మికుల సంక్షేమానికి ఎమ్మెల్యే కృషి

తుంగతుర్తి 01 ప్రభాతవార్త

కార్మికుల సంక్షేమానికి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ కృషి చేస్తున్నారని మండల భవన నిర్మాణ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు బొంకూరి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన మండల భవన నిర్మాణ వర్కర్స్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలో గత పాలకులు కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కార్మికుల కోసం రూ.5 లక్షల ప్రమాద భీమాతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించిందన్నారు. ప్రతి కార్మికుడు లేబర్ కార్డు కలిగి ఉండాలన్నారు. లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను అందించి వాటి ద్వారా పొందే సంక్షేమ భీమా పథకాలను మా అందరికి అందేలా చేస్తున్నటువంటి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు రుణపడి ఉంటామని అన్నారు. ఈ నెల 5న మండల కేంద్రంలో జరిగే బిఆర్ఎస్‌కెవి మండల భవన నిర్మాణ వర్కర్స్ యూనియన్ ఆత్మీయ సమావేశానికి అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్‌కెవి నాయకులు కుంభం మహేష్‌గౌడ్, వడ్లకొండ కొమరయ్య, పోలేపాక రాజేష్, వీరస్వామి, మాచర్ల వేణు తదితరులు పాల్గొన్నారు.



# గెలుపు పట్ల హర్షం

మద్దిరాల 01 ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన జంబరపు అశోక్ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ లో కేసు గెలిచిన సందర్భంగా నల్గొండ డిసిఐసి కన్వీనర్ చింతమళ్ల గురువయ్య, సూర్యాపేట జిల్లా కన్స్యూమర్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు చొల్లేటి రమణలు హర్షం వ్యక్తం చేశారు. జంబారపు అశోక్ తన వ్యవసాయ భూమిలో యాసంగి సమయంలో ఎకరా విస్తీర్ణంలో వేరుశనగ పంట సాగు చేశారు. చేను కలుపు నివారణ కోసం మద్దిరాల ఎక్స్ రోడ్డులో గల అన్నదాత ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణంలో కలుపు మందు సింజెంట్ ఆఫ్ లూస్ పెక్స్ కొనుగోలు చేయగా పనిచేయని కారణంగా పంట దిగుబడి తగ్గి కలుపు కలుపు కూలీలను పెట్టి తీసినందుకు గాను రూ.95,350 నష్టపోయిన బాధిత రైతు సూర్యాపేట జిల్లా కన్స్యూమర్ ఆర్గనైజేషన్ అసోషియేషన్ సూచన మేరకు జిల్లా కమిషన్‌లో కేసు వేసి ఏడు నెలల తర్వాత త్రిసభ్య ధర్మాసనం రైతుకు నష్టపరిహారంగా రూ.56,350 అన్నదాత ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ యజమాని సిన్ జెంట కంపెనీ రేఖ కార్పోరేషన్ డిస్ట్రిబ్యూటర్ ముగ్గురు కలిసి అందించాల్సిందిగా తీర్పునిచ్చారు. తీర్పు పట్ల బాధిత రైతు హర్షం వ్యక్తం చేశారు.

## పల్లెదవాఖానాను ఆకస్మికంగా తనిఖీ చేసిన

చింతపల్లి,1ఆగష్టు,ప్రభాతవార్త:



చింతపల్లి మండలంలోని పల్లె దవాఖానాలను డిఎంహెచ్ఓ కొండల్‌రావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి జాతీయ నాణ్యత హామి ప్రమాణాల ప్రకారం హెల్త్ అండ్ వెల్నెస్ పల్లె దవాఖానాలో అందిస్తున్న సేవలను పరిశీలించారు.అనంతరం చింతపల్లి సాయి సన్నిధి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది ఆయనకు సాయి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్‌వో కృష్ణకుమారి, జిల్లా టిబి నియంత్రణ అధికారి కళ్యాణ చక్రవర్తి, ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్ గోపాల్‌రెడ్డి, డిపివో ఉమ మహేశ్వరి, పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్స్ శ్రీదేవి, వంశికృష్ణ, సూపర్వైజర్ విజయ,ఏఎన్‌ఎంలు , ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు అమృతం ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి

మోటకొండూర్ ప్రభాతవార్త:



తల్లిపాలు బిడ్డకు అమృతం అని ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి, మండల వైద్యాధికారి డాక్టర్ విజయ్ అన్నారు. మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మంగళవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిడ్డకు ముర్రుపాలు పట్టించడంతో వ్యాధి నిరోధకశక్తి పెరగడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, బిడ్డ రోగాల బారిన పడకుండా రక్షణ కవచంలా పనిచేస్తాయని, పుట్టిన బిడ్డకు తల్లి పాలుపడితే బిడ్డతో పాటు తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటుందని, పసి పిల్లలకు అమృతం వంటి తల్లిపాలు, వాటి విశిష్టతపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 1 నుంచి 7వ తేదీ వరకు మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓలు ప్రవీణ్, నర్సయ్య, సుగుణ, యాకయ్య, అంజయ్య, అంగన్వాడీ టీచర్లు, శోభ, అనురాధ, రాణి, రజిని పద్మ, సక్కుబాయి, మంగ, భాగ్యలక్ష్మి, సిద్ధమ్మ, ఆశాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇసుక దందా తప్ప అభివృద్ధి శూన్యం

శాలిగౌరారం 01 ప్రభాతవార్త



మండల పరిధిలోని మాదారం నుంచి ఇటుకలపహాడ్‌కు వెళ్లే ప్రధాన రహదారి సుమారు 9 సంవత్సరాలుగా అధ్వానంగా ఉందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మెన్ మందుల సామేలు అన్నారు. మంగళవారం ఇటుకలపహాడ్‌కు వెళ్లే గుంతల రోడ్డులో నాటు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఇసుక దందా తప్ప అభివృద్ధి చేయలేదని అన్నారు. ఎంపి నిధుల నుంచి రోడ్డు నిర్మాణం చేస్తానని గతంలో ఎంపి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. కానీ ఎమ్మెల్యే రోడ్డు నిర్మాణం చేయకుండా అడ్డుపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భిక్షపతి, పడాల రమేష్, డి.సాయి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే కిషోర్‌కుమార్

తుంగతుర్తి 01 ప్రభాతవార్త



మధ్యప్రదేశ్‌లో వరల్డ్ కబడ్డీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-19 జాతీయ కబడ్డీ పోటీల్లో మండలం నుంచి ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను మంగళవారం ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అభినందించారు. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన కొండగడుపుల చందు, భాషబోయిన ప్రవీణ్, రావులపల్లికి చెందిన గుగులోతు సంతోష్, ఫైనల్లో మహారాష్ట్రలో తలపడి తెలంగాణకు ద్వితీయ బహుమతి రావడంతో పాటు అంతర్జాతీయ సెలక్షన్‌కు ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హరీష్, మురళి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## మార్కెట్ యార్డులో పారిశుద్ధ్య పనులు

తిరుమలగిరి 01 ప్రభాతవార్త



తిరుమలగిరి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతి ఆదేశాల మేరకు మార్కెట్ యార్డులో మంగళవారం పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. వానకాలం సీజన్ ప్రారంభానికి ముందస్తుగా రైతు సోదరులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా యార్డులో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్‌కుమార్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మమ్మ కుటుంబానికి బియ్యం అందజేత

తిరుమలగిరి 01 ప్రభాతవార్త



ఇటీవల కారు ప్రమాదంలో మృతి చెందిన స్థానిక అంబేద్కర్‌నగర్‌కు చెందిన ఊడుగు లక్ష్మమ్మ కుటుంబానికి దాత ఇమ్మడి సోమన^ర్సయ్య అందించిన 50 కేజీల బియ్యాన్ని లయన్స్ క్లబ్ సభ్యులు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా అధికారులు ఈ.వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, తుమ్మెర విశ్వేశ్వరరావు, లయన్స్ క్లబ్ మండల అధ్యక్షులు మంద పద్మారెడ్డి, కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి డాక్టర్ గాదరబోయిన సురేష్ యాదవ్, జలగం రామచంద్రన్‌గౌడ్, యాదగిరి, రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ

నాగారం 01 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామానికి చెందిన గుంతకండ్ల వెంకటరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భౌతికకాయానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ యానాల నరసింహారెడ్డి తండ్రి రవిందర్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్, గుంతకండ్ల మణిమాల, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ యారాల రాంరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ గుండగాని అంబయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బాలమల్లు, రమేష్, చంద్రమౌలి, కిరణ్, ముకుందారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం

అడ్డగూడూరు 01 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం తల్లిపాల వారోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు గంటలోపు ముర్రు పాలు పట్టించాలని సూచించారు. తల్లి పాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని తల్లి పాలకు మించిన ఔషధం మరొకటి లేదని ఆయన తెలిపారు. తల్లిపాల వలన కలుగు లాభాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మధురిమ, పిహెచ్‌ఎన్‌లు శారద, బిస్మిల్లా, హెల్త్ విజిటర్ సరోజన, హెల్త్ అసిస్టెంట్లు రాజీవ్, మరియరాణి, లలిత, రమ, వెంకటరమణ, జ్యోతి మేరీ, విజయ, గీత, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తాం

**నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 1 ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. మంగళవారం నేరేడుచర్లలో జరిగిన ప్రజాపంథా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మా ట్లాడుతూ గత 8 సంవత్సరాల నుంచి పేదలు అలుపెరగకుండా నివాస స్థలాలకోసం పోరాడుతుంటే అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రభుత్వం మేల్కొని వెంటనే వారికి 126 గజాల ఇళ్ల స్థలం కేటాయించి రూ.10లక్షలు నిర్మాణానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిఎడల కా మ్రెడ్ లింగన్న స్ఫూర్తితో పోరాటాలుఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు డబుల్ బెడ్రూం, దళితులకు మూడెకరాలు, నిరుద్యోగభృతి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ యుద్ధప్రాతిపదికన అమలు చేయాలని అన్నారు. అనంతరం ప్రజా పంథా ప్రగతిశీల నిరుపేదల



పోరాట కమిటి పిఢదబ్బ్ర మండల కమిటిని ఎన్నుకున్నారు. గుడిసెల పోరాట కమిటి అధ్యక్షులుగా వాస పల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా హుస్సేన్, కోశాధికారిగా కరుణాకర్, సత్య అక్క, పావనిలు ఎన్నికయ్యారు. పిఢదబ్బ్ర నేరేడుచర్ల మండల కన్వీనర్‌గా మరియమ్మ మరో ఆరుగురుసభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, పావని, శ్యామల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్య పరిరక్షణకే ఆరోగ్య మహిళ

**నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 1 ప్రభాతవార్త**

మహిళల ఆరోగ్య పరిరక్షణకే ప్రభుత్వం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కీటక జనిత వ్యాధుల నివారణ అధికారి వి.సాహితి అన్నారు. మంగళవారం నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కొనసాగుతున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సందర్శించి పలువురికి వైద్యసేవలందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన మహిళ ఆరోగ్య కార్యక్రమాన్ని మహిళలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి మంగళవారం నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహించే మహిళ ఆరోగ్యకేంద్రం పథకానికి నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి మహిళలు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి పరీక్షలు



చేయించుకుంటున్నారని అన్నారు. ఒక్కరోజు 35మంది మహిళల నుంచి రక్త నమూనాలను సేకరించి పరీక్షలు చేయగా అవసరమైన 16మంది మహిళలకు చెందిన రక్త నమూనాలను జిల్లా కేంద్రంలోని ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన టిహబ్‌కు పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సౌమ్య, సీతామహాలక్ష్మి, వైద్యసిబ్బంది జయమ్మ, స్వాతి, సునిత, జగదీశ్వర్, సుశీల, నాగమణి, క్రాంతి, భూలక్ష్మి, నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ సిబ్బందికి న్యాయం చేయాలి

**మేళ్ళచెరువు ఆగస్ట్ 1 ప్రభాతవార్త**

స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం 27వరోజు గ్రామ పంచాయితీ సిబ్బంది సమ్మె శిబిరంలో వివిధ పార్టీల ముఖ్యులు గాయం గోపిరెడ్డి, శివారెడ్డి, వీరారెడ్డి, సైదులు, సంగయ్యపాల్గొని మద్దతు పలికారు. ఈ సందర్భంగా గాయం గోపిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకొని గ్రామ పంచాయితీ సిబ్బందికి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమ్మె శిబిరంలో అన్నెపంగు వెంకటేశ్వర్లు, పసుపులేటి మల్లికార్జున్‌రావు, జనిగె వెంకటేశ్వర్లు, సంకూరి శ్రీనివాసరావు, కోడె సత్యం, చినపంగు కోటయ్య,



సాదా వెంకన్న, కేతవరపు సైదులు, భూక్య సైదా, నాగిరెడ్డి, మోషయ్య, కాశయ్య, వీరయ్య, ఉపేందర్, కిరణ్, నాగరాజు, సైదాచారి, నవీన్, భూలక్ష్మి, మరియమ్మ, వనిత, రాణి, జ్యోతి, సీతమ్మ, కుమారితోపాటు అన్ని గ్రామ పంచాయితీల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి పాడు రైతు గాలికుంటు వ్యాధుల నివారణ వ్యాక్సిన్‌లను సద్వినియోగం చేసుకోవాలి

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ప్రాథమిక పశు వైద్య కేంద్రం వద్ద పశువులకు గాలి కుంటు వ్యాధుల నివారణ వ్యాక్సిన్‌లను సర్పంచ్ జన్నాయికోడే నగేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పశువులకు వర్షాకాలం పరిస్థితుల నేపథ్యంలో పశువులకు గాలి కుంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అందుకు ముందుగా వ్యాధి నివారణ కోసం వ్యాక్సిన్‌లను వేయించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ అసిస్టెంట్ వసీమొద్దీన్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ రవి, వెటర్నరీ అసిస్టెంట్ సైదులు, గోపాల మిత్ర సిబ్బంది, అమ్జద్, సురేందర్, సురేష్, గణేష్, అనిత, రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

**వలిగొండ, ప్రభాతవార్త :**

మండలంలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు జువ్వగాని మధు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వైద్య ఖర్చుల నిమిత్తం భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి సౌజన్యంతో సమకూర్చిన రూ.10వేలు బాధితుడి కుటుంబసభ్యులకు స్థానిక బీఆర్ఎస్ నాయకులు అందజేశారు.

**-మురళి యువసేన ఆధ్వర్యంలో**

మండలంలోని సంగెం గ్రామానికి చెందిన దుబ్బ శ్రీహరి అనారోగ్యంతో మృతిచెందగా స్థానిక మురళి యువసేన ఆధ్వర్యంలో సమకూర్చిన రూ.10వేల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాద శంకర్‌గౌడ్, సిరికొండ జాంగీర్, జువ్వగాని సుమన్, జోర్క, సంజీవ, రాచురి గణేష్, మహ్మద్ అలీ, నాగార్జున, రవి, నవీన్, ఉదయ్, శశి తదితరులు పాల్గొన్నారు

## మొక్కలు నాటి వృక్ష సంపదను పెంచాలి

**రాజాపేట ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటి వృక్ష సంపాదన పెంచాలని, మానవ జాతి మనుగడకు బాధ్యత వహించాలని రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం ప్రెస్ ఫోటోగ్రాఫర్ బిర్రు శ్రీనివాసులు అన్నారు. మంగళవారం రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆవరణలో పూజకు అవసరమయ్యే పూలు, పండ్లు, కాయలు, ఆకులకు సంబంధించిన మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా ఆయన వంతు బాధ్యతగా సంబంధించిన మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా ఆయన వంతు బాధ్యతగా మొక్కను నాటిన సందర్భంగా మాట్లాడారు. ఆలయ ఆవరణలో ఉత్సాహవంతులు ఒక మొక్కను నాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని, అలా ప్రతి ఒక్కరు ఒక మొక్కను దత్తత తీసుకున్నప్పుడే పరిస్థితులు ఎంతో మారుతాయని అన్నారు. ఆలయ ఆవరణలో మొక్కను నాటడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు బిర్రు శ్రీనివాసులు చెప్పారు.

## గజ్వేల్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డిని కలిసిన రఘునాధపురం సర్పంచ్

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం రఘునాధపురం గ్రామ సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్‌కుమార్ మంగళవారం గజ్వేల్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డిని గజ్వేల్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం చేనేత శాలువాతో వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రఘునాధపురం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రైతు విభాగం మండల ఉపాధ్యక్షులు వడ్లకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.






## పదవీ విరమణ పొందిన ఉద్యోగులు నిరుపేదలకు సేవలు అందించాలి

**మేళ్ళచెరువు ఆగస్ట్ 1 ప్రభాతవార్త**



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పదవీ విరమణ పొందిన నాగుబండి పుష్పావతి సన్మాన సభలో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, ఎంపిడివో మహమ్మద్ ఇసాక్‌హుస్సేన్ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు నిరుపేదలకు సేవలందించాలని, అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనాలని, సమాజసేవకు పాటు పడాలని అన్నారు. రిటైర్డ్ అయిన పుష్పావతిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, వెంకన్న, రంగరాజు, వీరయ్య, శ్రీనివాస్, శైలజ, రహమాన్, బషీర్, ఈశ్వరమ్మ, దానేల్‌తోపాటు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కార్యదర్శులు, మండల పరిషత్, ఈజీఎస్, ఐకెపి సిబ్బంది, పుష్పావతి బంధుమిత్రులు పాల్గొన్నారు.

## కంటి వ్యాధులు వ్యాపించకుండా నివారణ చర్యలు చేపట్టాలి

**నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 1 ప్రభాతవార్త**



పిల్లలలో వస్తున్న కంటి వ్యాధులను వ్యాపించకుండా ముందుగానే గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్‌పార్టీ మండలాధ్యక్షుడు నాగార్జున కోరారు. మంగళవారం మండలంలోని వైకుంఠాపురం గ్రామంలోనిప్రాథమిక పాఠశాలను సందర్శించి మాట్లాడారు. చిన్నారుల్లో వస్తున్న కంటి వ్యాధులను ముందుగానే గుర్తించి సరైన ప్రాథమిక చికిత్స చేస్తే ఇతరులకు వ్యాపించకుండా అరికట్టవచ్చున్నారు. పాఠశాలల్లో పిల్లలకు కంటి కలకలు రాకుండా ఐ డ్రాప్స్ వేయాలని కోరారు. అనంతరం ఆశా వర్కర్ల సహాయంతో చిన్నారుల కంటిలో ఐ డ్రాప్స్ వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిత, ఆశావర్కర్లు, నాయకులు పాల్గొన్నారు.

## దిర్శించర్లలో తల్లిపాల వారోత్సవాలు

**నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 1 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలం దిర్శించర్లలోని 3వ అంగన్వాడికేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు కల్పిస్తున్న సదుపాయాలను అందజేస్తున్న ఆహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ చంద్రకళ, హెల్పర్ జానకమ్మ, బాలింతలు, గర్భిణీస్త్రీలు పాల్గొన్నారు.

## డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం ప్రధాన కార్యదర్శిగా మచ్చగిరి

**మోత్కూరు, ప్రభాతవార్త :**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం మున్సిపాలిటీలో డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం గౌరవ అధ్యక్షులు గుమిడెల్లి పరుశురాములు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా మోత్కూరు మున్సిపాలిటీకు చెందిన అన్నదాస్ మచ్చగిరి నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మచ్చగిరి మాట్లాడుతూ .. నాపై నమ్మకంతో ప్రధాన కార్యదర్శిగా నియమించిన గౌరవ అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని, నాకిచ్చిన ఈ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని, సంఘానికి మంచి పేరు తీసుకొస్తున్నానని అన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు పెద్దన్న సీఎం కెసిఆర్

## ప్రజల జీవితాల్లో వెలుగులు

## నింపుతున్న ప్రజా నాయకుడు

*నిడమనూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త*

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి కెసిఆర్ పేదింటి ఆడ బిడ్డలకు పెద్దన్నగా ఉంటున్నాడని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 52 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథక చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని, గతంలో పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్ల చేయాలంటే వారి తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడే వారన్నారు. తెలంగాణ సాధించుకున్న తరువాత తల్లిదండ్రులకు ఆడపిల్లలు భారం కాకూడదనే ఉద్దేశ్యంతో సీఎం కెసిఆర్ మేనమామ రూపంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా ఆదుకుంటున్నాడన్నారు. గత పాలకులు పేద ప్రజల సంక్షేమం గురించి ఏనాడు ఆలోచించ



లేదని విమర్శించారు. ప్రతిపక్ష నాయకులు అధికార దాహంతో అర్థం లేని విమర్శలు, అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందిన ప్రతి ఒక్కరు గ్రామాల్లో చర్చలు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలకు ప్రజలే తగిన బుద్ది చెబుతారన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అన్ని వర్గాల ప్రజలు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపిపి బొల్లం జయమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చేకూరి హనుమంతరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటి సత్యపాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మెరుగు రామలింగయ్య, నాయకులు బొల్లం రవి, పెద్దబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఉన్నం చిన్న వీరయ్య, బొల్లం సైదులు, ఎంపిటిసి పెద్దమాము యాదయ్య, రైతు సంఘం అధ్యక్షుడు సత్య నారాయణరెడ్డి, మహిళా మండలి అధ్యక్షురాలు కవిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, దేవస్థాన కమిటీ చైర్మన్ మేరెడ్డి వెంకటరమణ, సర్పంచ్‌లు జానయ్య, వంక బ్రహ్మన్న, జంజలి రాములు, రాంబాబు, కేశ శంకర్, తహసీల్దార్ ప్రమీల, ఎంపిడివో ప్రమోద్‌కుమార్, ఉన్నం చిన్న వెంకటేశ్వర్లు, ఉద్యమకారుడు కొండల్, లక్ష్మయ్య, ఉప సర్పంచ్ సలాది నాగయ్య, పగిళ్ల శివ, సింగం రామలింగయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపి

## ...నెల్లికంటి సత్యం

*చండూరు,1ఆగష్టు,ప్రభాతవార్త:*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొడుతూ మత రాజకీయాలు చేస్తుందని సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాదగోని నరసింహ భనవంలో నిర్వహించిన మండల సమితి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగాహాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంవల్ల దేశ ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. కులమతాల పేరుతో ప్రజలను విడదీస్తూ మతోన్మాద రాజకీయాలను ప్రోత్సహిస్తుందని ఆరో పించారు మణిపూర్‌లో జరిగిన దుర్ఘటనలకు ప్రధాని స్పందించకపోవడం దురదష్ట కరమన్నారు. దళితబంధు, బిసి రుణ సాయం,రైతులకు ఒకేదఫాలో రుణమాఫిని వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిదంగా జిపి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్క రించాలని , కార్మికుల వేతనం 19వేలు,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పార్టీ మండల కార్యవర్గ సభ్యులు తిప్పర్తి రాములు అధ్యక్షతన జరిగిన ఈ





సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్,జిల్లా పార్టీ కౌన్సిల్ సభ్యులు నలపరాజు రామలింగయ్య,మండల పార్టీ సహాయ కార్యదర్శులు పల్లె యాదయ్య, పల్లె యాదయ్య, బొడునడ వెంకటేశ్వర్లు, బరిగెల వెంకటేష్, దోటి వెంకన్న,గంటా రమేష్, సిహెచ్ ఉషయ్య, బండమీది వెంకన్న,పల్లె నరసింహ, పల్లె శంకరయ్య, దోటి యాదయ్య, ఇరిగి నవీన్; కట్ట వెంకన్న, నగేష్, ప్రవీణ్; బాలరాజు, పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారి క్షేత్ర పర్యటన

*చండూరు రూరల్,1ఆగష్టు,ప్రభాతవార్త:*



చండూరు మండల పరిధిలోని సిర్ధేపల్లి,పుల్లెంల గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి పి.మల్లేష్ మంగళవారం క్షేత్ర పర్యటన చేశారు.ఈ సందర్భంగా ప్రస్తుతం సాగు చేస్తున్న పత్తి ,వరి పంటలను ఆయన పరిశీలించారు. పత్తిపంటలో వేరు కుళ్లు,వడలే తెగులు ఉన్నట్లు గుర్తించారు.ఈ తెగుళ్ల ఒక మొక్కనుండి మరో మొక్కకు సోకి పంట మొత్తం ఎండిపోతుందని,దీని నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ అనే మందును 5గ్రాములు లీటర్ నీటితో కలిపి తెగులుసోకిన మొక్కల చుట్టూ పోయాలని ఈ విదంగా చేయడం వ్యాధి ఒంకొక మొక్కకు సోకకుండా నివారించగలుగుతామని రైతులకు వివరించారు. అదేవిదంగా రైతుబీమా ఈ నెల 5వ తేదీవరకు మాత్రమే కొత్తగా ధరకాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. కొత్త పాస్‌పుస్తకాలు జూన్ 18వ తేదీలోపు పొందిన రైతులు సంబందిత వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద ధరఖాసునత చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో నాగార్జున ధరణి, రైతులు కె.ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో బోరుబావి వేయించిన ఎమ్మెల్యే తనయుడు శ్రీనివాస్‌రెడ్డి

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త*

రాష్ట్ర ఐటి, పురపాలిక శాఖా మంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్ జన్మదినం సందర్భంగా మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలకు ఆట వస్తువుల పంపిణీలో భాగంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తనయుడు కూసుకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి స్థానిక కెజిబివి పాఠశాల ప్రధానో పాధ్యాయులు నీటి వసతి లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలపడంతో స్పందించిన శ్రీనివాస్‌రెడ్డి పాఠశాలకు బోరు వేయాలని సొంత నిధులతో చేపట్టిన బోరుమోటార్‌ను మంగళవారం వేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం, సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, భిక్షం, జక్కిడి యాదిరెడ్డి,బొడ్డుపల్లి గాలయ్య, గోవర్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్, సంద శ్రీకాంత్, ముత్యాలు, నర్సింహా, కృష్ణ, సందీప్ తదితరులున్నారు.







# తల్లి పాల వారోత్సవాల ర్యాలీ

*మర్రిగూడ, ఆగస్టు 1 ప్రభాతవార్త*





మండల కేంద్రమైన మర్రిగూడలో అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను గురించి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ యశోద వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు పట్టించాలన్నారు. ముర్రు పాలులో వ్యాధినిరోధక శక్తి అధికంగా ఉంటుందని, తల్లిపాలు అమృతమన్నారు. తల్లి పాలు తాగే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కౌసల్య, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, విమలాదేవి, లక్ష్మి, ఆశా వర్కర్లు, ఐకెపి సిబ్బంది, అంగన్‌వాడీ ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

*చౌటుప్పల్, ఆగస్టు 1 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం తూఫ్రాన్‌పేట గ్రామానికి చెందిన పగడాల నర్సింహా, ముద్దం అండాలు, ఏనుగు పుల్లారెడ్డి, చిలుక సునందలకు వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరు అయిన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తన నివాసంలో బాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నిరంజన్, సర్పంచు చక్రం జంగయ్య, మాజీ సర్పంచు అల్మాసిపేట కృష్ణయ్య, ఉప సర్పంచు ఏనుగు బాలమని మధుసూదన్‌రెడ్డి, వార్డు సభ్యులు బక్కతల్లి లింగస్వామి, గందం నాగమణి సతీష్, గ్రామశాఖ అద్యక్షులు బక్కతట్ల యాదగిరి, వర్కురి రాజు, బొజ్జ స్వామి, జైపాల్‌రెడ్డి, సత్తయ య, ప్రవీణ్ తదితరులున్నారు.

# జైనపల్లి గ్రామ సమస్యలను పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే పైళ్ల

*బీబీనగర్, ఆగస్టు 1 ప్రభాతవార్త*



గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని జైనపల్లి గ్రామ సర్పంచు మొరిగాడి బాలమల్లేశం, బిఆర్ఎస్ అధ్యక్షులు సోం శ్రీనివాస్, మాజీ సర్పంచు తంతరపల్లి అంజయ్య, ఉప సర్పంచు నక్కిర్త రమేష్, జైనపల్లి మత్స్యకారుల సంఘం అధ్యక్షులు సోం ప్రేమ్ కుమార్, రమేస్, గణేస్, గణేస్, హరీష్, బాలనర్సింహా, సత్తయ్యలతో కలిసి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని గ్రామ సమస్యలపై కలిసి విన్నవించారు. కొండమడుగు నుంచి జైనపల్లి వరకు, జైనపల్లి నుంచి పక్కిరగూడెం వరకు బిటి రోడ్డు పనులు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# అనురాగ్ కళాశాలలో భారీ చోరీ

### సుమారు రూ. 10 లక్షల వరకు నగదు దొంగిలించిన దుండగులు

### విచారణ చేస్తున్న పోలీసులు



**అనంతగిరి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం అర్ధరాత్రి భారీ దొంగతనం చోటుచేసుకుంది. సుమారు రూ. 10 లక్షల వరకు నగదు దొంగిలించబడినట్లు సమాచారం. దొంగతనానికి పాల్పడిన దుండగులు గ్లాస్ అద్దాలను పగలకొట్టి డ్రిల్లింగ్ మిషన్ సహాయంతో లాకర్‌ను కట్ చేసి మరీ నగదును దొంగిలించారు. ఎప్పటికప్పుడు పూర్తి స్థాయిలో నిఘా ఉండే కళాశాలలో దొంగతనం చోటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. సమాచారం అందుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసి దొంగతనం జరిగిన స్థలాన్ని పరిశీలించి విచారణ చేస్తున్నారు. జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్, పోలీస్ సిబ్బంది, టెక్నికల్ టీమ్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. చోరీ జరిగిన విధానాన్ని, దొంగ లోపలికి ప్రవేశించిన మార్గాలను పరిశీలించారు. కళాశాల మేనేజ్‌మెంట్, సిబ్బందిని ప్రశ్నించారు. లాకర్ వివరాలు ఎవరెవరికి తెలుసో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. సిసి టివి ఆధారాలు సేకరించాలని, అన్ని మార్గాలలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించి అనుమానితులు ఎవరైనా ఉంటే వారిని అదుపులోకి తీసుకోవాలని కోదాడ డిఎస్పీ ప్రకాష్‌యాదవ్‌ను ఆదేశించారు. చోర్వీకి పాల్పడిన దొంగలను త్వరలోనే గుర్తిస్తామని, చోరీకి గురైన సొత్తును రికవరీ చేసి కేసును త్వరగా చేధిస్తామన్నారు. ఫింగర్ ప్రింట్, డాగ్‌స్క్వాడ్, టెక్నికల్ టీమ్స్ చోరీ జరిగిన ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ప్రతి ఆధారాన్ని గుర్తించాలని, ఏ ఒక్క విషయాన్ని కూడా వదిలిపెట్టవద్దని ఆదేశించారు. అనుమానం ఉన్న ప్రతి ఒక్కరినీ విచారించాలన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ ప్రకాష్‌యాదవ్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రాజేష్, కోదాడ రూరల్ సిఐ రామకృష్ణారెడ్డి, పట్టణ సిఐ రాము, అనంతగిరి ఎస్ఐ, టెక్నికల్ టీం, సిసిఎస్, డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం, ఫింగర్ ప్రింట్ సిబ్బంది ఉన్నారు.

## ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి నివాసంలో రెండవరోజు కొనసాగిన మహాఛండీయాగం







**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదగిరిగుట్ట పట్టణంలోని ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి నిలయంలో రెండవ రోజు మహాఛండీయాగం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, లోక కళ్యాణం, జగత్ కళ్యానం జరుగుటకు వరుణ, వాయు పరమైన ప్రకృతి భయములు తొలగి లోకం పాడిపంటలతో అభివృద్ధి చెందుటకు గాను ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యురాలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి దంపతులు ఐదు రోజుల పాటు దీక్షతో పంచాయతన పురస్సర దశమహావిద్యా - మన్యుకల్ప-రుద్ర ప్రయుక్త మహాఛండీయాగాన్ని నిర్వహిస్తున్నారు. ఈ యాగంలో భాగంగా మంగళవారం మంగళఛండికా హవనం, రాజశ్యామలా హవనం, శ్రీచక్రనవారణార్చన మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం దర్శించడంతో అనేక శుభయోగములు కలుగునని, కావున అనేక మంది భక్తులు అమ్మవారి అనుగ్రహానికి పాత్రాలు కావాల్సిందిగా సునీతామహేందర్‌రెడ్డి తెలియజేశారు.

## సాగు నీటి ప్రాజెక్టులతో ప్రాంతాల అభివృద్ధి : కలెక్టర్ ఆర్.వి. కర్ణన్



**నాగార్జునసాగర్, ఆగస్టు 01, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ అతిథి గృహంలోని సమావేశ మందిరంలో మంగళవారం నీటిపారుదల, ఆర్‌డబ్ల్యూఎస్, వ్యవసాయ, ఉద్యాన, భూగర్భ తదితర శాఖల ఇంజనీర్లు, అధికారులతో జిల్లాలో సాగునీటి పారుదల శాఖ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాకు నాగార్జునసాగర్ లాంటి బహుళార్థక ప్రాజెక్టు ఉండడం అదృష్టం అన్నారు. మన చరిత్ర చూసినట్లయితే నీటి వనరులు ఎక్కడ ఉంటాయో అక్కడే నివాస ప్రాంతాలు, అదేవిధంగా భూములను సాగు చేసుకొని జీవనాధారాన్ని పెంపొందించుకుంటారని తెలిపారు. అందులో భాగంగా ఈ జిల్లాకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు వలన భూములకు డిమాండ్ కూడా బాగా పెరుగుతుందన్నారు. ప్రస్తుతము జిల్లాలో నీటి పారుదల శాఖలో ఎన్ని డివిజన్లు ఉన్నాయని ప్రశ్నించగా మొత్తం 12 డివిజన్లు, 3సర్కిల్స్ ఉన్నట్లు తెలిపారు. అదే విధంగా జిల్లాలో నూతనంగా 12లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ చేపట్టినట్లు, వివిధ దశలలో పనులు ప్రగతిలోనున్నట్లు అధికారులు తెలిపారు. సాగునీటి శాఖ ఆయా విభాగాల వారిగా ఇంజనీర్లను పరిచయం చేసుకొని వారి ప్రాంతానికి సంబంధించిన లిఫ్టు ఇరిగేషన్ పనులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా భూసేకరణ సమస్యలు ఉన్న అటవీ భూములు విషయంలో అభ్యంతరం ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. భూసేకరణపై త్వరలో ఆర్డీవోలు, అటవీ, సాగు నీటి శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. నందికొండ మున్సిపాలిటికి త్రాగు నీటి సరఫరా ఇప్పటి వరకు ఇరిగేషన్ శాఖ వారే చేస్తున్నారు. నల్లగొండ జిల్లాలో 70.3 కిలోమీటర్ల వరకు ప్రవహిస్తుందని, దీని ద్వారా లక్షా 46వేల ఎకరాలకు నీరందిస్తున్నట్లు ఇంజనీర్లు కలెక్టర్‌కు వివరించారు. అదే విధంగా పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఎలివేషన్ మ్యాపుపై వివిధ నీటిపారుదల ప్రాజెక్టులు పరిశీలించారు. జిల్లాలో ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాల గురించి అడిగి, ఆ ప్రాంతాలలో ఫ్లోరైడ్ ప్రాబల్యం తగ్గించడానికి ప్రాజెక్టుల ఆవశ్యకత గురించి చర్చించారు. ఈ సమావేశంలో సాగునీటి పారుదల చీఫ్ ఇంజనీర్ (ప్రాజెక్టు) వి. అజయ్‌కుమార్, హిల్ కాలనీ సూపరింటెండెంట్ ఇంజనీర్ పివిఎస్ నాగేశ్వర్‌రావు, మాల్ సర్కిల్ ఎస్.ఈ వెంకటేశ్వర్‌రావు, హిల్ కాలనీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లిఖార్జున రావు, వ్యవసాయ శాఖ జెడి సుచరిత, హార్టికల్చర్ అధికారి సంగీత లక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ ముజీబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.





# బిఆర్‌ఎస్ పాలనలో అర్చకులకు పెరిగిన ఆదరణ

### ప్రభుత్వానికి బ్రాహ్మణుల ఆశీర్వాదాలు ఉండాలి

### ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి జగదీష్‌రెడ్డి



**ప్రభాతవార్త, సూర్యాపేట :** రాష్ట్ర పాలనలో మేటిగా నిలిచిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు బ్రాహ్మణుల ఆశీర్వాదం ఉండాలని, బిఆర్‌ఎస్ ప్రభుత ్వ ంలోనే అర్చకులకు ఆదరణ పెరిగిందని రాష్ట్రవిద్యుత్ శాఖ మ ంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా దీప దూప నైవేద్య అర్చక సంఘం ఆత్మీయ సమ్మేళనం మంగళవారం నిర్వహించగా మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రిగా కెసిఆర్ భాద్యతలు చేపట్టిన తరువాతే అన్నం పెట్టే రైతులకు ఆశీర్వదించే అర్చకులకు ఆదరణ పెరిగిందన్నారు. అర్చకత్వం చేస్తున్న అర్చకులు తలెత్తుకుని చెప్పుకునే స్థాయికి తెలంగాణ సమాజం చేరుకుందన్నారు. అందుకు ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలే కారణమన్నారు. ప్రభుత్వ ం తీసుకువచ్చిన మార్పులను వేదపండితులైన అర్చకులు జన బాహుల్యంలోకి తీసుకెళ్లాలన్నారు. ఎన్నో అవాంతరాలను అధిగమించి బ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందని, దూప, దీప నైవేద్యం పేరుతో గౌరవ వేతనం అందించింది రాష్ట్ర ప్రభుత్వమేనన్నారు. 24 గంటల నిరంతరం విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సృష్టించిందన్నారు. అన్ని రంగాలకు నిరంతరం విద్యుత్ అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. సమ్మేళనానికి హాజరైన మంత్రి జగదీష్‌రెడ్డికి బ్రాహ్మణులు వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జ్యోతిప్రజ్వలన చేసి ఆత్మీయ సమ్మేళనాన్ని ప్రారంభించారు. అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ అధ్యక్షత వహించగా పోతులపాటి రామలింగేశ్వరవర్మ, శ్రీరంగం గోపికృష్ణమాచార్యులు, హరికిషన్‌శర్మ, లక్ష్మీనర్సయ్య, అన్నంబొట్ల ఫణికుమార్‌శర్మ, ప్రసాద్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు : జిల్లా ఎస్పి అపూర్వరావు



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** జిల్లాలో షీ టీమ్ బృందాలు మహిళల భద్రతకు అనునిత్యం నిఘా పెడుతూ పని చేస్తున్నాయని, ఆకతాయిలు మహిళలను వేదిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పి అపూర్వరావు అన్నారు. మంగళవారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినిలకు ఏర్పాట చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. జిల్లాలో సిఐ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ప్రతి సబ్‌డివిజన్‌కి ఒక షీ టీమ్ బృందాన్ని ఏర్పాటు చేసి కళాశాలలు, పాఠశాలలు, బస్టాండ్‌లు, రద్దీ ప్రదేశాలలో నిఘా పెడుతున్నామన్నారు. విద్యార్థినిలు, మహిళలకు భద్రతపై సామాజిక మాద్యమాలు, పాఠశాలలు, కళాశాలల్లో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు సామాజిక మాద్యమాలలో వ్యక్తిగత సమాచారాన్ని, ఫోటోలను పోస్ట్ చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరైన ఆకతాయిలు వేదింపులకు గురి చేస్తే డయల్ 100, షీ టీమ్ నెంబర్ 8712670235 సంబంధిత పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.